www.trinetnews.com

# త్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 47 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం సెప్టెంబర్ 23,2026 | పేజీలు:12 | వెల.10/-


## ప్రజలకు తెలంగాణ సర్కార్ అదిరే దసరా గిఫ్ట్.. వచ్చే నెలలోనే వారికి చేతికి డబ్బులు..



2లో



# ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టులకు కొత్త డిజైన్లు

- తెలంగాణ చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించేలా నిర్మాణాలు
- కాకతీయ కళాతోరణం, రామప్ప శిల్పకళకు ప్రాధాన్యం
- విమానాశ్రయాలకు విశాల రహదారుల అనుసంధానం
- విద్యుత్, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల సమన్వయం
- భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా మౌలిక వసతులు
- వరంగల్ మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ పూర్తి
- ఆదిలాబాద్‌లో టెర్మినల్, కార్గో, ఎంఆర్‌ఓ సదుపాయాల ప్రతిపాదన

**హైదరాబాద్:**
ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, శిల్పకళ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి వంటి చారిత్రక కట్టడాల శిల్ప, వాస్తు కళను పరిశీలించి, వాటి స్ఫూర్తితో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వరంగల్ విమానాశ్రయం డిజైన్ కాకతీయ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్న అభిప్రాయాన్ని సీఎం గతంలోనూ వ్యక్తం చేశారు.
ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహాల మళ్లింపు, రహదారుల మార్పు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి సరఫరా పైప్‌లైన్ల మార్పు తదితర అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న సీఎం.. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించి, వాటిని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండటంతో పాటు సమీపంలోని ప్రధాన రహదారులతో అనుసంధానమయ్యేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

మిగతాద్ది 2 లో



## రంగారెడ్డి జిల్లా ఏలికట్టలో

# భూగర్భ జలాల పునరుజ్జీవనం

- ఇంకుడు గుంతతో రైతు రాజుకు పెరిగిన నీటి లభ్యత
- 2 పంటల నుంచి 4 పంటలకు అవకాశం
- రైతు ఆదాయం 20 శాతం పెరిగినట్లు వెల్లడి
- 16 బోర్ ఛార్జర్లు.. 10 ఇంకుడు గుంతలు ఏర్పాటు
- 50 లక్షల లీటర్ల రీఛార్జ్ సామర్థ్యం పెరిగిందని ఖజెన అంచనా
- కొన్ని బోర్లలో పెరిగిన నీటిమట్టాలు
- మైక్రోసాఫ్ట్ మద్దతుతో నీటి సంరక్షణ కార్యక్రమం
- 2027లో తుది అంచనాకు ప్రణాళిక
- రైతుల భాగస్వామ్యంతో నీటి భద్రతే లక్ష్యం

రంగారెడ్డి జిల్లా, మహల్ ఏలికట్ట గ్రామంలో పిట్టల రాజు పొలంలోని చిన్న ఇంకుడు గుంత ఆయన జీవితాన్ని మార్చివేసింది. అర ఎకరం భూమిలో వ్యవసాయం చేసే రాజు, ఇప్పుడు రెండు పంటల నుంచి నాలుగు పంటలు వేయగలుగుతున్నారు. ఆదాయం 20 శాతం పెరిగింది. వరి, టమాటా, మిరపతో పాటు ఇతర కూరగాయలను కూడా పండించగలుగుతున్నారు.రాజు ఒక్కడే కాదు. ఏలికట్ట గ్రామంలో పిట్టల బాలయ్య (70), శేఖరయ్య లాంటి మరికొందరు రైతులు కూడా ఇలాంటి మార్పులను చవిచూస్తున్నారు. వీరి పొలాల్లో అమలు చేసిన భూగర్భ జలాల పునరుజ్జీవన ప్రాజెక్టులు, గ్రామ భవిష్యత్తును భద్రపరుచుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి.

**• నీటి కొరత ముందుగానే గుర్తించి చర్యలు**

2024 చివర నుంచి 2025 ఆరంభం వరకు, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ (UWH) ఆధ్వర్యంలో గ్రామవ్యాప్తంగా నిర్వహించిన భూగర్భ జలాల అధ్యయనంలో కీలక విషయాలు వెలుగుచూశాయి. నీటి లభ్యత కాలానుగుణంగా మారిపోతోంది. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో ఒకేలా నీరు లేదు.



## మద్యం ప్రియులకు అలర్ట్... హైదరాబాద్ లో శుక్రవారం ( సెప్టెంబర్ 25 ) వైన్స్ బంద్..!

వినాయక నిమజ్జనం వచ్చేస్తోంది. శుక్రవారం ( సెప్టెంబర్ 25 ) నిమజ్జనం రావడంతో ఐటీ బాబులు లాంగ్ వీకెండ్ ఎంజాయ్ చేసేందుకు ట్రిప్స్ ప్లాన్ చేస్తున్నారు. స్కూళ్ళు, కాలేజీలకు కూడా హాలిడే కాబట్టి పిల్లలు కూడా ఎప్పుడెప్పుడు నిమజ్జనంలో తీన్మార్ స్టెప్పులు వేసి ఎంజాయ్ చేద్దామా అని వెయిట్ చేస్తున్నారు. అందరి బాధ ఇలా ఉంటే.. మందు బాబుల బాధ మరోలా ఉంది..



## యువతికి వీడియో కాల్ చేసి.. ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్:**
పెళ్లి విషయంలో మనస్థాపంతో ఏఆర్ కానిస్టేబుల్ యువతికి వీడియో కాల్ చేసి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మలక్‌పేట పోలీసులు తెలిపిన మేరకు.. మంచిర్యాల, బెల్లంపల్లికి చెందిన ముత్తా చంద్రశేఖర్ (36) శాలివాహనగర్ డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు.

2లో

## బీజాపూర్ అడవుల్లో.. భారీ మావోయిస్టుల డంప్

**రాయిపూర్:**
బీజాపూర్‌లోని ఉట్లా అడవిలో మావోయిస్టులకు సంబంధించిన కీలక డంప్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇటీవలే లొంగిపోయిన కేడర్ల నుండి అందిన నిఘా సమాచారం ఆధారంగా భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా పెద్దఎత్తున ఆయుధాల డంప్ దొరికింది. అందులో చైనాకు సంబంధించిన ఆయుధాలు సైతం ఉన్నట్లు తెలుస్తోంది.



మిగతాది 2లో

## రిమ్స్ ఆసుపత్రిని పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**ఆదిలాబాద్ వైద్య విభాగం:**
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని పిల్లల వార్డులో షర్ట్ సర్క్యూట్ జరిగిన ప్రాంతాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరిశీలించారు. సోమవారం రాత్రి ఎస్ఎంసీలో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు శిశువులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే.



2లో..



## నదిలో 5కి.మీ కొట్టుకుపోయిన ఏనుగు పిల్ల.. ఎలా కాపాడారో చూడండి!

తల్లి నుంచి తప్పిపోయిన ఓ ఏనుగు పిల్ల ప్రమాదవశాత్తు నదిలో పడిపోయింది. గమనించిన మత్స్యకారులు కొన్ని గంటల పాటు శ్రమించి దానిని కాపాడారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ లోని జల్పాయిగురి జిల్లాలోని బైకంఠపూర్ అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది.

2లో



2లో

## బీఆర్ఎస్‌ది అవకాశవాద రాజకీయమన్న కాంగ్రెస్

- రైతులను రెచ్చగొడుతున్నారన్న మంత్రులు
- జూరాల వద్ద బీఆర్ఎస్ హంగామాపై విమర్శలు
- కర్ణాటకతో నీటి కోసం చర్చలు
- సీఎంకు లేఖ రాసిన జూపల్లి
- జూరాలలో పూడికతీతపై బీఆర్ఎస్‌ను నిలదీత
- నీటి సమస్యను రాజకీయంగా వాడొద్దని హితవు

**హైదరాబాద్:**
బీఆర్ఎస్ నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని, కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రులు వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆక్షేపించారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. నీళ్ల కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నామని చెప్పారు.జూరాల డ్యామ్ వద్ద బీఆర్ఎస్ చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని మంత్రి

## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు..

## రూ.80కోట్ల ఆస్తుల గుర్తింపు



- నివాసంతో పాటు మరో 7 చోట్ల సోదాలు
- 7 అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు.. 4 ఓపెన్ ప్లాట్లు
- బ్యాంకుల్లో రూ.41 లక్షలు.. పోస్టాఫీసుల్లో రూ.12 లక్షలు
- 517 గ్రాముల బంగారం.. 3 కార్లు.. 4 బైక్‌లు
- ప్రైవేటు సంస్థలో రూ.35 లక్షల పెట్టుబడులు
- 20 ఏళ్లుగా నిమ్స్‌లో సేవలు
- గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు

2లో

## 257వ సీఎం ప్రజావాణిలో

# 119 దరఖాస్తులు

- రెవెన్యూ శాఖకు అత్యధికంగా 37 దరఖాస్తులు
- బీసీ సంక్షేమానికి 21.. హోంకు 14
- ప్రజావాణి పనితీరును పరిశీలించిన బిహార్ ట్రైనీ కలెక్టర్లు
- దరఖాస్తుల స్వీకరణ, శాఖల డెస్క్‌ల పరిశీలన
- హెల్త్ డెస్క్, దరఖాస్తు రైటింగ్ డెస్క్‌పై ప్రత్యేకంగా పరిశీలన
- తమ రాష్ట్రంలోనూ ఇదే విధానం అమలుకు కృషి చేస్తామన్న అధికారులు

**హైదరాబాద్:**
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన 257వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 119 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 37, బీసీ సంక్షేమ శాఖకు 21, హోం శాఖకు 14, ఇతర శాఖలకు 47 దరఖాస్తులు అందాయి.



2లో..

## అత్యంత వైభవంగా ముగిసిన భైంసా గణేశుని శోభాయాత్ర

నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. నవరాత్రుల ముగింపు సందర్భంగా (మంగళవారం, సెప్టెంబర్ 22వ తేదీ) భైంసా పట్టణంలో గణనాథుల నిమజ్జన శోభాయాత్రను అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణేష్ శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసింది.



మిగతాది 2లో



2లో..


## యువతికి వీడియో కాల్ చేసి.. ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్:**
పెళ్లి విషయంలో మనస్థాపంతో ఏఆర్ కానిస్టేబుల్ యువతికి వీడియో కాల్ చేసి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మలక్‌పేట పోలీసులు తెలిపిన మేరకు.. మంచిర్యాల, బెల్లంపల్లికి చెందిన ముత్తా చంద్రశేఖర్ (36) శాలివాహనగర్ డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాడు.

మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్‌గా అంబర్‌పేట హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్నాడు.

# రంగారెడ్డి జిల్లా ఏలికట్టలో భూగర్భ జలాల పునరుజ్జీవనం

మొదటిపేజీ తరువాయి

“నీటి కొరత ఎల్లప్పుడూ ఒకేలా కనిపించదు. బోర్‌వెల్స్ ఇంకా పనిచేస్తూనే ఉండవచ్చు. కానీ, భూగర్భ జలాల లభ్యత కాలానుగుణంగా మారిపోతుందని, నమ్మశక్యం కానిదిగా, ఆధారపడలేని రీతిలో మారుతోందని డేటా వెల్లడించింది,” అని ఖజౌనలోని స్ట్రాటజీ అండ్ ఇంపాక్ట్ లీడ్ అదితి ఖండేకర్ అన్నారు.

### ◆ మైక్రోసాఫ్ట్ మద్దతుతో నీటి భద్రత

మైక్రోసాఫ్ట్ ఇండియా సౌత్ సెంట్రల్ డేటాసెంటర్ కు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో చేపడుతున్న భూగర్భ జలాల పరిరక్షణ ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోంది. నీటి కొరత స్పష్టంగా కనిపించకముందే దాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు అండగా నిలుస్తోంది.

2030 నాటికి ‘వాటర్ పాజిటివ్’గా మారే తన ప్రయాణంలో భాగంగా, ఆర్థిక సంవత్సరం 2025లో మైక్రోసాఫ్ట్ తన ప్రపంచవ్యాప్త కార్యకలాపాలలో వినియోగించుకున్న నీటి కంటే ఎక్కువ నీటిని మొదటిసారిగా తిరిగి నింపింది.

### ◆ రైతుల అనుభవాలే ప్రచారం

మైక్రోసాఫ్ట్ కమ్యూనిటీ భాగస్వామి అయిన ఖజౌన, ఆరు నిర్మాణ వలయాలతో కూడిన ఇంకుడు గుంతలను ప్రతిపాదించినప్పుడు, రాజు మరింత లోతుగా తవ్వాలని నిర్ణయించుకుని, అదనంగా మరో నాలుగు వలయాలను జోడించాడు. ఫలితంగా ఏర్పడిన ఈ 10 అడుగుల నిర్మాణం, వర్షాకాలంలో వర్షపు నీటిని నిల్వ చేసి, అది భూగర్భంలోకి ఇంకిపోయేలా చేస్తుంది.

బాలయ్య వంటి రైతులు ఈ ప్రయత్నాలను ముందుగా స్వీకరించారు. 70 ఏళ్ల వయసు కలిగిన బాలయ్య, తన ఎకరానికి పైగా భూమిలో వరి, మొక్కజొన్న పండిస్తారు. “గ్రామంలో పెద్దవాడిగా, యువ రైతులు నా మాట వింటారు,” అని ఆయన చెప్పారు. ఆయన నిర్ణయం ఇతరులకు ప్రయత్నించేందుకు విశ్వాసాన్ని ఇచ్చింది.

### ◆ ఫలితాలు మరియు భవిష్యత్తు ప్రణాళికలు

ప్రస్తుతం, ఏలికట్టలో ఈ కార్యక్రమం మొదటి దశలో భాగంగా 16 బోర్ ఛార్జర్‌లను, 10 ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. జూన్ 2026 నాటికి ఈ చర్యల వల్ల ఏలికట్ట అంతటా సుమారు ఐదు మిలియన్ లీటర్ల భూగర్భ జలాల రీఛార్జ్ సామర్థ్యం పెరిగిందని ఖజౌన అంచనా వేస్తోంది.

ఏలికట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ నరసింహ, రీఛార్జ్ నిర్మాణాలను ‘చాలా ఉపయోగకరమైన కార్యక్రమం’ గా అభివర్ణించారు. కొన్ని బోర్‌వెల్స్‌లో నీటిమట్టాలు పెరగడం గమనించామని కూడా పేర్కొన్నారు.

“తుది అంచనా ఇంకా చేపట్టలేదు, దీనిని 2027లో రుతుపవనాలకు ముందు కాలంలో నిర్వహించాలని యోచిస్తున్నాము,” అని ఖండేకర్ అన్నారు. “భూగర్భ జలాలు అనేవి ఒక ఉమ్మడి వనరు, సమాజ భాగస్వామ్యం మొదటి నుంచే దానిపై యాజమాన్య భావాన్ని సృష్టిస్తుంది. స్థానిక నీటి సంరక్షణ, శాస్త్రీయ పద్దతులలో నీటి నిర్వహణతో భవిష్యత్ తరాలకు భరోసా కల్పించవచ్చని చూపించేలా, ఏలికట్టను మరిన్ని ప్రాంతాల్లోనూ అమలు చేయగల నీటి భద్రత కలిగిన గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం,” అని ఆమె తెలిపారు.

రాజు వంటి రైతులకు ఆ ఆశయాలు చాలా సరళమైన అంశాల ద్వారా కొలవబడతాయి; అంటే, మరో పంట కాలానికి సరిపడా నీరు భూగర్భంలో ఉందా లేదా అనేదే వారి ప్రధాన కొలమానం. ఒక పొలంలో కనిపించిన ఫలితం... మరో రైతు కూడా ముందడుగు వేయడానికి కారణమవుతుంది. మార్పు

## నదిలో 5కి.మీ కొట్టుకుపోయిన ఏనుగు పిల్ల.. ఎలా కాపాడారో చూడండి!

మొదటిపేజీ తరువాయి

అటవీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం..బైకంఠపూర్ అటవీ ప్రాంతంలో ఓ ఏనుగుల గుంపు తీస్తా నదిని దాటుతుండగా.. నాలుగు రోజుల వయసున్న ఏనుగు పిల్ల తప్పిపోయింది. ఆ సమయంలో నదిలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో దాదాపు 5 కి.మీ మేర కొట్టుకుపోయింది. నీటిలో కొట్టుకుపోతున్న ఈ పిల్ల ఏనుగును గమనించిన కొందరు మత్స్యకారులు తీవ్రంగా శ్రమించి, దానిని సురక్షితంగా పడవలోకి ఎక్కించారు. అటవీ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఏనుగు పిల్లను తమ సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం తల్లి ఏనుగు జాడ తెలుసుకున్న అధికారులు ఏనుగు పిల్లను దానివద్దకు చేర్చారు.

## యువతికి వీడియో కాల్ చేసి.. ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్‌గా అంబర్‌పేట హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్నాడు.ఇటీవల మంచిర్యాలకు చెందిన సమీప బంధువైన యువతితో పెళ్లి కుదిరింది. కొద్ది రోజుల తర్వాత చంద్రశేఖర్ తనకు ఆ పెళ్లి ఇష్టం లేదని చెప్పాడు.

ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. దీంతో పెళ్లిని రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత కూడా ఇద్దరూ ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి యువతికి వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి బెడ్‌షిట్‌తో గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. యువతి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మలక్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పెళ్లికి సంబంధించిన సమస్యల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై సంజీవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్‌ఎస్‌ది అవకాశవాద రాజకీయమన్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

“ప్రస్తుతం నీరు ఎంత అందుబాటులో ఉంది? తాగునీటి అవసరాల కోసం ఎంత నీరు అవసరమో తెలుసా? రైతులకు మేలు జరగాలనే ఉద్దేశం బీఆర్ఎస్ నేతలకు లేదు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు సరిపోతాయని నాడు మీరు చెప్పలేదా? నీటి విషయంలో రాష్ట్రాన్ని ముంచింది ఎవరు? రాష్ట్ర రైతులపట్ల మరణశాసనం రాసింది మీరు. రైతులు, వ్యవసాయ పేటెంట్ కాంగ్రెస్‌దే” అని వాకిటి శ్రీహరి అన్నారు.

### నోటికి ఎంతొస్తే అంత మాటలా మంత్రి జూపల్లి

బీఆర్ఎస్ నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. కర్ణాటక ప్రభుత్వం కాళ్లు పట్టుకోవాలని బీఆర్ఎస్ అంటోందన్న ఆయన.. రైతుల కోసం కాళ్లు మొక్కితే తప్పేముందని ప్రశ్నించారు. “ నీటి అంశంపై కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నాం.ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశాం. రేపు నీళ్లు తీసుకురాబోతున్నామని బీఆర్ఎస్‌కు తెలుసు. అందుకే ఆ పార్టీ నేతలు ఇవాళ హడావుడి చేస్తున్నారు. రైతులను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు. అబద్ధాలను ప్రజలు నమ్ముతారని ఆ పార్టీ భ్రమల్లో ఉంది. గత ప్రభుత్వం జూరాలలో ఎందుకు పూడిక తీయలేదు. అందుకే జూరాలలో ఎంత నీరు ఉందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఎల్‌నినో పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు ఇవ్వండి. అంతేతప్ప.. అవసరాన్ని అవకాశంగా వాడుకోవద్దు” అని జూపల్లి మండిపడ్డారు.

## మద్యం ప్రియులకు అలర్ట్... హైదరాబాద్ లో శుక్రవారం ( సెప్టెంబర్ 25 ) వైన్స్ బంద్..!

మొదటిపేజీ తరువాయి

ఎందుకంటే.. శుక్రవారం హైదరాబాద్ వ్యాప్తంగా వైన్ షాపులు బంద్ చేయాలని ఆదేశించింది ప్రభుత్వం. నగరపర్యటనలను అన్వేషించండి శుక్రవారం ( సెప్టెంబర్ 25 ) ఉదయం 6 గంటల నుండి శనివారం ( సెప్టెంబర్ 26 ) ఉదయం 6 గంటల వరకు హైదరాబాద్ వ్యాప్తంగా వైన్ షాపులు మూసివేయాలని ఆదేశించింది ప్రభుత్వం. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలు అతిక్రమించి వైన్ షాపులు తెరిచినా బ్లాక్ లో మందు అమ్మినా కఠిన చర్యలు తప్పని హెచ్చరించింది ప్రభుత్వం.అయితే... శుక్రవారం వైన్స్ బంద్ కాబట్టి ముందే సరుకు తెచ్చి పెట్టుకుందాం లేకపోతే.. బ్లాక్ లో కొందాంలే అనుకుంటున్న మందు బాబులకు విజ్ఞప్తి... తాగేవాళ్ళు ఎలాగో ప్రతిరోజూ, ప్రతి వీకెండ్ తాగుతూనే ఉంటారు... వైన్స్ బంద్ ఉన్న ఒక్కరోజైనా తాగకుండా ఉంటే లివర్ కి రెస్ట్ ఇచ్చినట్లు ఉంటుంది.. ఆలోచించండి ఒక్కరోజైనా బుద్ధిగా ఉండండి బాస్..

## రిమ్స్ ఆసుపత్రిని పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో నవజాత శిశువుల వార్డులో జరిగిన ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం గురించి జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిమ్స్‌లో అధికారులతో అంతర్గత సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే పాయల్ శంకర్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, డీఎంఈ వాణి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ మంద మకరందు, డీఎంహెచ్ఓ సాధన, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

# 257వ సీఎం ప్రజావాణిలో 119 దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించి ఎండార్స్మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసిపి ఉమేందర్, ఎన్.ఆర్.ఐ. సలహా మండలి చైర్మన్ వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.సీఎం ప్రజావాణి పనితీరును పరిశీలించేందుకు బీహార్ రాష్ట్రానికి చెందిన శిక్షణ పొందుతున్న ట్రైన్ కలెక్టర్స్ మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ ను సందర్శించారు.

ప్రజల నుంచి సీఎం ప్రజావాణిలో దరఖాస్తులను తీసుకోవడం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శాఖల వారి డెస్క్ లను డిప్యూటీ కలెక్టర్స్ స్వయంగా చూశారు. సీఎం ప్రజావాణికి వచ్చే ప్రజలకు దరఖాస్తులను రాసి ఇచ్చేందుకు ప్రత్యేక డెస్క్ ఉండడం, అత్యవసర ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రాథమిక చికిత్స అందించేందుకు హెల్త్ డెస్క్ ఉండడం, సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను బీహార్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్స్ గమనించారు.

సీఎం ప్రజావాణి పనితీరు అద్భుతంగా ఉందని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు బాగుందని, తమ రాష్ట్రంలోనూ ఇదే తరహా పద్ధతులు అవలంబించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్లు పేర్కొన్నారు.

కాగా ఎనిమిది ఏళ్ల క్రితం 2018 లో ఒమన్ దేశంలోని మస్కట్ కు వెళ్లిన ఒక గల్ఫ్ కార్మికుడు కొందరి తప్పుడు సలహాలతో సరిహద్దులు దాటి యూఏఈ దేశంలోని దుబాయికి అక్రమంగా ప్రవేశించాడు. దీంతో మస్కట్ నుంచి దుబాయిలోకి అక్రమంగా చొరబడ్డాడని.. జగిత్యాల జిల్లా బీమారం మండలం మోత్కురావుపేట గ్రామానికి చెందిన ఏగుర్ల మల్లేశం అనే గల్ఫ్ కార్మికుడిని మార్చి 8న దుబాయి పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో సంబంధింత బాధితుడి కుటుంబం గద్వాల విజయలక్ష మీని కలిశారు.

దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్ ద్వారా ఒక న్యాయవాదిని నియమించి మల్లేశంను జైలు నుంచి విడిపించి, స్వదేశానికి రప్పించాలని అతని భార్య లత విజ్ఞప్తి చేశారు. దీంతో వారి గోడు విన్న విజయలక్ష్మి వారి సమస్యను పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

## ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టులకు కొత్త డిజైన్లు

మొదటిపేజీ తరువాయి

వివిధ శాఖలు విడివిడిగా పనులు చేపట్టడం వల్ల సమన్వయ లోపంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, ఆర్అండ్‌బీ, తాగునీటి సరఫరా, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా చర్చించాలని సూచించారు. అన్ని పనులను ఏకకాలంలో చేపట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని విమానాశ్రయాల మౌలిక వసతుల ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సిన పరిస్థితి ఉంటే.. విమానాశ్రయ ప్రాంగణంలో లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి నీటి ప్రవాహాలను మళ్లించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

అనంతరం ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను సీఎం పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. డిజైన్లలో పలు మార్పులను కూడా సూచించారు.

ఇప్పటికే వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ పూర్తయినట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదిలాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల టెర్మినల్‌తో పాటు కార్గో, ఎంఆర్ఓ, హ్యాంగర్ వంటి సదుపాయాల ఏర్పాటుపైనా ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది.

సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీజాపూర్ అడవుల్లో.. భారీ మావోయిస్టుల డంప్

మొదటిపేజీ తరువాయి

బైరామ్ ఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉట్లా గ్రామ పరిధిలో సెప్టెంబర్ 20న అధికారులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అయితే లొంగిపోయిన మావోయిస్టులు అందించిన సమాచారం ఆధారంగా అనుమానిత ప్రదేశంలో త్రవ్వగా పెద్దఎత్తున ఆయుధాల డంప్ దొరికినట్లు పేర్కొన్నారు. చైనా హ్యాండ్ గ్రనేడ్ 49 లైవ్ SLR రౌండ్లు, 15 రౌండ్ల .315 బోర్, దీ+ూ కార్ట్రిడ్జ్‌లు 15, నాలుగు SLR మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

దానితో పాటు 315 బోర్ మ్యాగజైన్ , SLR/ LMG రైఫిల్ అనేది, INSAS రైఫిల్ అనేది, 315 బోర్ గన్, BGL లాంచర్ 2, BGL సెల్ 17 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మావోయిస్టుల ఆయుధాల స్వాధీన పరచుకోవడం కోసం భద్రతబలగాలు పెద్దఎత్తున సెర్చ్ ఆఫరేషన్ నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా అడవిలో మైన్ల తొలగింపు తదితర చర్యలు చేపడుతున్నాయి.

ఈ నెల ప్రారంభంలో బీజాపూర్ పిడియా, కుప్పగూడ ప్రాంతాలలో నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో 14 మావోయిస్టుల డంప్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇటీవల కాలంలో కేంద్రబలగాలు మావోయిస్టులపై పెద్దఎత్తున ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా మావోయిస్టుల కీలక నేతలను కేంద్రబలగాలు అంతమట్నొందించాయి. ఈ నేపథ్యంలో పెద్దమట్నుత్తంలో అగ్రనాయకులు పోలీసుల ఎదుట లొంగిపోయారు.

## అత్యంత వైభవంగా ముగిసిన భైంసా గణేశుని శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి

నవరాత్రి ఉత్సవాల అనంతరం పట్టణంలో గణేష్ విగ్రహాల నిమజ్జన శోభాయాత్రను ఎంతో ఘనంగా నిర్వహించారు. వివిధ మండపాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాలతో భైంసా వీధులన్నీ కోలాహలంగా మారాయి. ఒకప్పుడు తీవ్రమైన మత ఘర్షణలకు కేంద్రంగా ఉన్న భైంసా.. ఈ గణేష్ నిమజ్జనం సందర్భంగా ‘హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదాలతో హోరెత్తింది. భైంసా పట్టణం సున్నితమైన ప్రాంతం కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘాతో పాటు అదనపు పోలీసు

## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు.. రూ.80కోట్ల ఆస్తుల గుర్తింపు

మొదటిపేజీ తరువాయి

నిమ్స్ వైద్యుడు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ వద్ద భారీగా ఆస్తులు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. లక్ష్మీ భాస్కర్ నివాసంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దాదాపు రూ.80 కోట్లకుపైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించినట్టు సమాచారం.

కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీర్‌బాద్, కూకట్‌పల్లిలో 5 అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట ప్రాంతాల్లో 4 ఓపెన్ ప్లాట్లు, విశాఖలో 800 గజాల స్థలం, బ్యాంకు ఖాతాల్లో రూ.41లక్షలు, పోస్టాఫీస్ ఖాతాల్లో రూ.12 లక్షల డిపాజిట్లు, ప్రైవేటు సంస్థలో రూ.35లక్షల మేర పెట్టుబడులతో పాటు 517 గ్రాముల బంగారం, 3 కార్లు, 4 బైక్‌లు ఉన్నట్టు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో ఆయన ఆస్తుల విలువ రూ.80 కోట్లకు పైగా ఉంటుందని ఏసీబీ అధికారులు తెలిపారు. నిమ్స్‌లో డా.లక్ష్మీభాస్కర్ సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలోనూ ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయి.

## యువతికి వీడియో కాల్ చేసి.. ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

ఇటీవల మంచిర్యాలకు చెందిన సమీప బంధువైన యువతితో పెళ్లి కుదిరింది. కొద్ది రోజుల తర్వాత చంద్రశేఖర్ తనకు ఆ పెళ్లి ఇష్టం లేదని చెప్పాడు.

ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. దీంతో పెళ్లిని రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత కూడా ఇద్దరూ ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి యువతికి వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి బెడ్‌షిట్‌తో గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. యువతి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మలక్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పెళ్లికి సంబంధించిన సమస్యల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై సంజీవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు తెలంగాణ సర్కార్ అదిరే దసరా గిఫ్ట్.. వచ్చే నెలలోనే వారికి చేతికి డబ్బులు..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని అర్హులైన నిరుపేదలకు, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రానున్న పండుగ సీజన్‌ను పురస్కరించుకుని అక్టోబర్ నెల నుంచే కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. దసరా పండుగకు ముందే అర్హుల చేతికి పెన్షన్ సొమ్ము అందేలా చూడాలని జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మందికి భారీ ఊరట లభించనుంది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులతో పాటు వివిధ వర్గాల నుంచి అందిన అర్జీల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. గడువులోగా లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయడానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో అదనపు సిబ్బందిని నియమించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేసింది.ముఖ్యంగా సమాజంలో ఆదరణ కోల్పోయిన ఒంటరి మహిళలు, వితంతువుల కేటగిరీలకు ఈ దఫాలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఏ ఒక్క అర్హురాలూ నిబంధనల పేరుతో నష్టపోకూడదని, వంద శాతం పారదర్శకంగా అర్హులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వృద్ధాప్య, వికలాంగ, చేనేత, గీత కార్మికులు తదితర వర్గాల పెన్షన్ అర్జీలను కూడా వేగంగా పరిశీలించి ఆమోద ముద్ర వేయనున్నారు.పండుగ వేళ పేద కుటుంబాల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అర్హుల ఎంపికలో ఎక్కడా రాజకీయ జోక్యం లేకుండా, కేవలం నిర్దేశిత నిబంధనలు, అర్హతల ఆధారంగానే లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేయాలని యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు అందాయి. జిల్లా కలెక్టర్లు స్వయంగా మండలాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ,

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం సెప్టెంబర్ 23,2026

www.trinetnews.com

# పీఎం మెమెంటోస్ ఈ-వేలం 2026లో అసోం సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక స్థానం

### అసోం చేనేతలు, వెదురు--బెత్తం కళాఖండాలు, ఇత్తడి వస్తువులు, వారసత్వ చిత్రకళకు ప్రాధాన్యం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**
అసోం రాష్ట్రానికి చెందిన సుసంపన్నమైన సాంస్కృతిక సంప్రదాయాలు, వారసత్వ వైభవం పీఎం మెమెంటోస్ ఈ-వేలం 2026 ఎనిమిదో ఎడిషన్లో ప్రత్యేకంగా ప్రతిబింబిస్తున్నాయి. అసోం ప్రసిద్ధ చేనేత సంప్రదాయాలు, వెదురు--బెత్తం కళాకృతులు, లోహ కళలు, సాంప్రదాయ చిత్రకళ, వారసత్వ నిర్మాణాలను ప్రతిబింబించే పలు జ్ఞాపికలను ఈ వేలంలో ప్రదర్శిస్తున్నారు.అసోం సేకరణలో రాష్ట్ర ప్రజల దైనందిన జీవన విధానంతో ముడిపడిన కళానైపుణ్యం నుంచి, తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక జ్ఞాపకాలను ప్రతిబింబించే వస్తువుల వరకు విభిన్న మైన అంశాలు చోటు చేసుకున్నాయి.సాంప్రదాయ హస్తకళలు, కళాఖండాలతో పాటు అసోం చరిత్రలో ప్రముఖ వ్యక్తులు, సాంస్కృతిక సంస్థలు, చారిత్రక ఘట్టాలకు సంబంధించిన జ్ఞాపికలు కూడా ఈ సేకరణలో ఉన్నాయి.ఈ జ్ఞాపికలు తరతరాలుగా సంక్రమించిన కళా నైపుణ్యాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక ఆచారాలకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. ఇవి అసోం సాంస్కృతిక గుర్తింపులో కీలక భాగంగా కొనసాగుతున్నాయి.చారిత్రక ప్రముఖులకు సంబంధించిన జ్ఞాపికలుఅసోం వారసత్వం, సాంస్కృతిక సంస్థలకు సంబంధించిన పలు ప్రతిరూపాలు కూడా ఈ సేకరణలో భాగమయ్యాయి. రాష్ట్రపు చారిత్రక, ఆధ్యాత్మిక సంపదను ప్రతిబింబించే కళాఖండాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు.ప్రధానంగా బీర్ చిలారాయ్, భారతరత్న అవార్డు గ్రహీత లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్, స్వర్గదేవ్ చావ్లుంగ్ సుకాఫా, మహాపురుష శ్రీమంత శంకరదేవలకు సంబంధించిన కళాఖండాలు, స్మారక జ్ఞాపికలు ఇందులో ఉన్నాయి.అలాగే అసోం చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిన 1894 పాథరూఘాట్ పోరాటంకు సంబంధించిన ప్రతిరూపం కూడా సేకరణలో చోటు చేసుకుంది. దాంతో పాటు బోర్దువా సత్ర, షహీద్ స్మారక్ క్షేత్ర అండ్ పార్కుకు సంబంధించిన ప్రతిరూపాలను కూడా ప్రదర్శిస్తున్నారు.మొత్తం 1,498 జ్ఞాపికల వేలంఅసోం రాష్ట్రానికి సంబంధించిన ఈ జ్ఞాపికలు, పీఎం మెమెంటోస్ ఈ-వేలం ఎనిమిదో ఎడిషన్లో భాగంగా వేలానికి ఉంచిన మొత్తం 1,498 జ్ఞాపికలలో భాగంగా ఉన్నాయి.వివిధ సందర్భాల్లో ప్రధానమంత్రికి బహూకరించిన ఈ జ్ఞాపికలను కొనుగోలు చేసేందుకు పౌరులు, సేకరణకర్తలు, సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, కళా--సాంస్కృతిక అభిమానులకు ఈ వేలం అవకాశం కల్పిస్తోంది.న్యూఢిల్లీలోని లినేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్ (చీ+హీూ)లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన ద్వారా సందర్శకులు ఈ జ్ఞాపికలను ప్రత్యక్షంగా వీక్షించి వాటి కళాత్మక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని తెలుసుకోవచ్చు.నిధులు నమామి గంగే కార్యక్రమానికిపీఎం మెమెంటోస్ ఈ-వేలాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్ నిర్వహిస్తోంది.ఈ వేలం ద్వారా సమకూరే నిధులను గంగా నది పరిరక్షణ, పునరుజ్జీవనానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నమామి గంగే కార్యక్రమానికి విరాళంగా అందజేస్తారు.

# ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం

### ఆధారాలు, పరిశోధన, ఆవిష్కరణలు, సమాజ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
### ఆయుర్వేద దినోత్సవంలో సేఫ్టీ డోసియర్లు, మార్గదర్శకాలు, నివేదికలు,
### జజ=ఙూ--=ూ+చీ× వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
### ఆయుష్ సేవల రంగంపై తొలి నివేదిక విడుదల

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**
కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 11వ ఆయుర్వేద దినోత్సవం రేపు నాగ్‌పూర్‌లో "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" అనే ఇతివృత్తంతో నిర్వహించనున్నారు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేద సంస్థలు, వైద్య నిపుణులు, వివిధ భాగస్వాములు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.
నాగ్‌పూర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి కార్యక్రమంలో లి"ఆయుష్ సర్వీసెస్ సెక్టార్"లిపై తొలిసారిగా రూపొందించిన నివేదికను విడుదల చేయనున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (=×ూ) రూపొందించిన ఈ నివేదికలో ఆయుష్ సేవల రంగంపై సమగ్ర అంచనా పొందుపరచనున్నారు.
గోక్షుర, చంద్రసూరపై సేఫ్టీ డోసియర్లు
ఈ సందర్భంగా గోక్షుర (ుతీఱఎబశ్రీబం ాేవతీతీవర్‌తీఱం), చంద్రసూర (ూవజూఱఎఱబఎ య్‌ఱజబఎ) ఔషధ మొక్కలకు సంబంధించిన సేఫ్టీ డోసియర్లను విడుదల చేయనున్నారు. అలాగే చర్మ సంబంధిత వ్యాధులపై లిస్టాండర్డ్ ట్రీట్‌మెంట్ గైడ్‌లైన్స్ (ూ+ం)లిను కూడా ఆవిష్కరించనున్నారు.
ఆయుర్వేద రంగంలో శాస్త్రీయ ఆధారాలు, పరిశోధన, ఆవిష్కరణలను బలోపేతం చేయడంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో పలు ఇతర కార్యక్రమాలు, ప్రచురణలను కూడా ప్రారంభించనున్నారు.
'ఆయుష్ విజన్ 2030' నివేదిక ఆవిష్కరణ
"సాంప్రదాయ జ్ఞానం నుంచి ప్రపంచ నాయకత్వం వరకు: ఆయుష్ విజన్ 2030" నివేదికను కూడా ఈ కార్యక్రమంలో విడుదల చేయనున్నారు. భారత్‌లో ఆయుష్‌కు సంబంధించిన ఆవిష్కరణల స్థితిగతుల నివేదికను కూడా ప్రజల ముందుకు తీసుకురానున్నారు.
అదేవిధంగా జజ=ఙూ--=ూ+చీ× (సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ -- ఆయుర్వేద జ్ఞాన్ నైపుణ్య ఇనిషియేటివ్) అసెస్‌మెంట్ స్కేల్ వెబ్ పోర్టల్ను ప్రారంభించనున్నారు.
ఆయుర్వేదం--2047 దిశగా శాస్త్రీయ చర్చలు
కార్యక్రమంలో రెండు ప్రధాన శాస్త్రీయ సెషన్లు నిర్వహించనున్నారు.
మొదటి సెషన్‌కు "శాశ్వతం నుంచి విశ్వాసం వరకు -- ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం మరియు 2047 దిశగా ప్రయాణం" అనే అంశాన్ని నిర్ణయించారు.
రెండో సెషన్‌లో "2027 నాటికి అసంక్రమిత వ్యాధుల (చీజఙం) భారాన్ని తగ్గించేందుకు సమగ్ర చికిత్సా విధానాల అవసరం" అనే అంశంపై నిపుణులు చర్చించనున్నారు.
జ్ఞాన మార్పిడికి వేదిక
కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కౌన్సిళ్ల ప్రతినిధులు, ఆయుష్ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.
ఆయుర్వేద రంగంలోని వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చి జ్ఞాన మార్పిడి, అనుభవాల పంచుకోలు, విస్తృత సహకారానికి ఈ కార్యక్రమం అవకాశం కల్పించనుంది.
11వ ఆయుర్వేద దినోత్సవం ద్వారా ఆయుర్వేదాన్ని మరింత బలోపేతం చేయడంలో శాస్త్రీయ ఆధారాలు, పరిశోధన, ఆవిష్కరణలు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ వేడుకలు "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" అనే సందేశాన్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి.

# అప్రమత్తంగా ఉండాలి

### -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు.
హైదరాబాద్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో వెంటనే సిబ్బంది, యంత్రాలను రంగంలోకి దించాలని చెప్పారు.
విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నిలిచిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని చెప్పారు.
అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని, కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# ఖేలో తెలంగాణ -- నిరంతర క్రీడా ఉద్యమానికి శ్రీకారం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22: తెలంగాణలో**
క్రీడా సంస్కృతిని మరింత విస్తృతం చేయడంతో పాటు, శారీరక చైతన్యాన్ని ప్రజల దైనందిన జీవితంలో భాగం చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ క్రీడా శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో "ఖేలో తెలంగాణ" పేరుతో నిరంతర కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఈ మేరకు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగాఖేలో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సచివాలయంలో జరిగినఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జేయేసి రంజన్ స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు. నిరంతర ప్రక్రియ లాగా సాగే ఖేలో తెలంగాణ కార్యక్రమం లో భాగంగా "ఖేలో తెలంగాణ బంధన్" ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం రోజుకు కనీసం 30 నిమిషాలు కేటాయించేలా ప్రజలను ప్రోత్సహించనున్నారు.
వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమకు అనువైన శారీరక వ్యాయామాన్ని అలవాటుగా మార్చుకునేలా ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దనున్నారు.



**9o9o9 ఫిట్‌నెస్ ఛాలెంజ్**
"ఖేలో తెలంగాణ బంధన్"లో భాగంగా 9o9o9 ఫిట్‌నెస్ ఛాలెంజ్ ను నిర్వహించనున్నారు. వాకింగ్, జాగింగ్, యోగా తదితర కార్యకలాపాల్లో పాల్గొంటూ, వాటికి సంబంధించిన27 సెకండ్ల వీడియోను తమ సోషల్ మీడియా వేదికల్లో పోస్ట్ చేసి, 9 మంది తమ మిత్రులను ట్యాగ్ చేస్తూ,మరో 9 మందిని ఈ ఛాలెంజ్‌కు ఆహ్వానించే విధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. ఒకరి నుంచి మరొకరికి ఈ ఫిట్‌నెస్ సందేశం విస్తరించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు.

**లీగ్‌ల ద్వారా క్రీడా సంస్కృతికి ప్రోత్సాహం**
"ఖేలో తెలంగాణ"ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర క్రీడా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేలా వివిధ క్రీడాంశాల్లో లీగ్ పోటీలను ప్రోత్సహించనున్నారు. పాఠశాల స్థాయి నుంచి అన్ని వయస్సుల వారికి క్రీడల్లో పాల్గొనే అవకాశాలను పెంచుతూ, వివిధ క్రీడాంశాలపై అవగాహన, ఆసక్తి మరియు ప్రేక్షకాదరణను విస్తరించడమే ఈ లీగ్‌ల ప్రధాన ఉద్దేశం. రెజ్లింగ్,బాక్సింగ్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్ జూడో బాస్కెట్బాల్ అథ్లెటిక్స్ ఫుట్ బాల్ సైక్లింగ్ యోగాసన తోపాటు మరికొన్ని క్రీడాంశాల్లో ఈ పోటీలను నిర్వహించాలని స్పోర్ట్స్ అథారిటీ భావిస్తుంది

**ఒక నిరంతర కార్యక్రమంలా...**
"ఖేలో తెలంగాణ" ద్వారా ఫిట్‌నెస్‌ను ప్రజల జీవనశైలిలో భాగం చేయడం, క్రీడలను ప్రజలందరికీ చేరువ చేయడం, క్రీడా ప్రతిభకు వేదికలు కల్పించడం, తెలంగాణలో బలమైన క్రీడా సంస్కృతిని నిర్మించడం లక్ష్యంగా దశలవారీగా నిరంతరంకార్యక్రమాలు జరిగేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్రీడాభిమానులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత, విద్యాసంస్థలు, క్రీడా సంఘాలు, ఫిట్‌నెస్ ప్రేమికులు, యావత్తు తెలంగాణ క్రీడా సమాజం భాగస్వాములు కావాలని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడా సలహాదారులు జితేందర్ రెడ్డి క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ జయష్ రంజన్ స్పోర్ట్స్ ఎండీ సోనీ బాలాదేవిలు విజ్ఞప్తి చేశారు.

# రాంగోపాల్ పేట డివిజన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ సుడిగాలి పర్యటన

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్,22.**
మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాంగోపాల్ పేట డివిజన్ లో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ సుడిగాలి పర్యటన చేశారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణ నాథులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ముందుగా జీరా గార్డెన్ లో శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బాపనింటి ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణ నాథులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం హైదర్ బస్తీ, ఓల్డ్ బోయిగూడ లో శ్రీ చక్ర వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఓల్డ్ గ్యాస్ మండి లో ఓల్డ్ మేకల బండ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పాన్ బజార్ లో సత్కార్య సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సుభాష్ రోడ్డులో విగ్న హర టీమ్, కుమ్మరి బస్తీ లో మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో, రంగ్రేజ్ బజార్ లో స్నేహిత వ్యాయామశాల, జనరల్ బజార్ లో తెలంగాణ మరాఠా అసోసియేషన్ ఆధ్వర్యంలో, కళాసిగూడా లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, అనూప్, పార్క్ లైన్ లో గణపతి సేవా మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధులను దర్శించుకుని పూజలు






నిర్వహించారు. పార్క్ లైన్ లో గణపతి సేవా మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు గద ను బహుకరించారు. అదేవిధంగా హైదర్ బస్తీ లో ద్వారకా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి కి పూజల అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. చుట్టాల బస్తీ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని, నల్లగుట్ట జే లైన్ లో బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, మహావీర్ యూత్ అసోసియేషన్, భ్రమరాంబ ఆలయం వద్ద మోరియా ఫ్రెండ్స్ అసోసియేషన్, ఎఫ్ లైన్ లో టీమ్ భజరంగ్ ఆధ్వర్యంలో, నల్లగుట్ట మార్కెట్ లో ఖన్నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాథులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, కోటేశ్వర్ గౌడ్, కొండాపురం మహేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, ఆంజనేయులు, సతీష్, టీనా, గణేష్, అరుణ్ భట్, చంద్ర ప్రకాష్, జనార్దన్, ఆనంద్ పాటిల్, నర్సింగ్, విఠల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్--జపాన్ సంయుక్త వైమానిక విన్యాసం 'వీర్ గార్డియన్ 2026' ముగింపు

### పరస్పర సమన్వయం, వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యం బలోపేతమే లక్ష్యం
### తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించిన జపాన్, భారత వైమానిక దళాధిపతులు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**




భారత వైమానిక దళం (×ూఖీ), జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (జీూాణఖీ) సంయుక్తంగా నిర్వహించిన ద్వైపాక్షిక వైమానిక విన్యాసం 'వీర్ గార్డియన్ 2026' సెప్టెంబరు 22న జోధ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ముగిసింది.రెండు దేశాల వైమానిక దళాల మధ్య పరస్పర కార్యకలాప సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ విన్యాసం కీలక వేదికగా నిలిచింది.ఈ విన్యాసంలో భారత వైమానిక దళం సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్, స్వదేశీ లైట్ కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ూజూ) తేజస్ యుద్ధ విమానాలను మోహరించింది. జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ ఎఫ్-2ఏ యుద్ధ విమానాలతో పాల్గొంది.14 రోజులపాటు అధునాతన వైమానిక శిక్షణ
14 రోజులపాటు సాగిన ఈ సంయుక్త శిక్షణలో భారత, జపాన్ వైమానిక దళాలు పలు అధునాతన వైమానిక యుద్ధ మిషన్లలో పాల్గొన్నాయి. ప్రత్యక్ష దృశ్య పరిధిలో జరిగే వైమానిక పోరాట విన్యాసాలు, పలు యుద్ధ విమానాలు సమన్వయంతో నిర్వహించే మిషన్లు ఇందులో ప్రధానంగా ఉన్నాయి.డిస్టింగ్విష్డ్ విజిటర్స్ డే సందర్భంగా జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ టకేహిరో మోరిటా, భారత వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ జోధ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరూ స్వదేశీ తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించారు.సాంకేతిక, కార్యాచరణ అంశాలపై విస్తృత చర్చలుఈ విన్యాసంలో కేవలం గగనతల శిక్షణకే కాకుండా, రెండు దేశాల వైమానిక దళ సిబ్బంది మధ్య అనేక స్థాయి చర్చలు, పరస్పర అవగాహన కార్యక్రమాలు కూడా జరిగాయి.
సబ్జెక్ట్ మ్యాటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్‌లు, ఆపరేషనల్ చర్చలు, మిషన్ ప్లానింగ్ సమావేశాలు, ఇంజినీరింగ్ అంశాలు, నిర్వహణ పద్ధతులు, ఏరోస్పేస్ భద్రతకు సంబంధించిన బ్రీఫింగ్‌లు నిర్వహించారు.
దీంతో రెండు వైమానిక దళాల సిబ్బందికి పరస్పరం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు, ప్రత్యేక సామర్థ్యాలపై అవగాహన పెరిగింది. ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకునేందుకు ఈ విన్యాసం దోహదపడింది.
భారత్--జపాన్ రక్షణ బంధానికి మరింత బలం

# లక్ష పూలతో గణనాథునికి ప్రత్యేక పూజలు






**600 దీపాలతో ఆకట్టుకున్న దీపాలంకరణ**

**హైదారాబాద్,చెంగిచర్ల, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
చెంగిచర్లలోని మహాగణపతి నగర్ కాలనీలో గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సందర్భంగా గణనాథుడిని లక్ష పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.
అదేవిధంగా మండప ప్రాంగణంలో 600 దీపాలతో ప్రత్యేక దీపాలంకరణ చేపట్టారు. వందలాది దీపాల వెలుగులతో గణనాథుని మండపం శోభాయమానంగా మారి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహాగణపతి నగర్ కాలనీలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను అలరించింది.

# రైతుల గొంతు నొక్కేందుకే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు: కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే పరిష్కరించాల్సింది పోయి అక్రమ అరెస్టులతో నిరసనలను అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ సందర్శనకు బయలుదేరిన బీజేపీ బృందాన్ని జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకొని నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమం చేపట్టినా, ప్రజా సమస్యలపై ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించినా అరెస్టులు చేస్తున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి పూనుకోవడం లేదన్నారు. మొన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై పోరాడినా, నేడు అన్నదాతల సమస్యలపై స్పందించినా ప్రభుత్వానికి నిర్బంధాలే సమాధానంగా మారాయని ఆక్షేపించారు. రైతులు అక్కడ తమను కలవనీయకుండా పోలీసులు అడ్డుకోవడంతో, వారి గోస వినేందుకు తాము ఇక్కడికి రావాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతాలు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, జూరాల ప్రాజెక్ట్ పరిధిలోని రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల నీరు ఇవ్వడానికి ఇబ్బంది ఉంటే, వ్యవసాయ అధికారులు, మండల స్థాయి అధికారులతో రైతులకు ఎందుకు కౌన్సిలింగ్ ఇప్పించలేదని ప్రశ్నించారు. నీటి లభ్యత తక్కువగా ఉంది కాబట్టి వేరే పంటలు వేసుకోవాలని ముందుగా రైతులకు చెప్పకుండా, విత్తనాలు వేసి పంటలు సగం మొలిచిన తర్వాత ఇప్పుడు “నీళ్లు ఇవ్వం” అని చెప్పడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. రైతుల పంటలకు నీరు అవసరమని తెలిసినా వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. తాగునీటి కోసం దాచిపెడుతున్నామని స్థానిక మంత్రులు



మాట్లాడుతున్నారని, అటు నారాయణపూర్, ఆల్మట్టి ప్రాజెక్టుల్లో నీళ్లు నిండుకుండలా ఉన్నాయని, ఆ నీళ్లను ఇవ్వకుండా రాజకీయం చేయడం సరికాదని తేల్చిచెప్పారు.
మమ్మల్ని ఆపినంత మాత్రాన రైతు ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఒక్క జూరాల కిందే కాకుండా నాగార్జునసాగర్, గోదావరి ప్రాజెక్టుల కింద పసుపు, పత్తి, వరి, మొక్కజొన్న పండించే ప్రతి రైతు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫసల్ బీమా కన్నా మెరుగైన బీమా పథకం తెస్తామని చెప్పి వెయ్యి రోజులు దాటినా ఇంతవరకు దానిపై ఉనికి లేదని, మాట్లాడటం కూడా లేదని విమర్శించారు. ఇలాంటి విపత్కర సమయంలోనే బీమా పథకం అక్కరకు వస్తుందని, కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజననైనా ఇక్కడ వర్తింపజేయాలని లేదా రాష్ట్ర ప్రభుత్వమైనా కొత్త బీమా పథకాన్ని తేవాలని డిమాండ్ చేశారు. జూరాల కింద రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఉండుంటే ఈ నష్టం జరిగేది కాదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని పెట్టలేదని, ప్రీమియం కట్టలేదని మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అని, ఈ జిల్లాను, జిల్లా రైతులను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ప్రభుత్వం నీటిని విడుదల చేసే ఆలోచన చేస్తే అది సంతోషకరమని, దాన్ని రైతుల విజయంగా భావిస్తామన్నారు.
ప్రభుత్వ ఖజానా నుంచి రైతులకు ఒక్క పైసా బయటకు వెళ్లాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను నిలిపివేసే ధోరణి ప్రదర్శిస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. రైతుబంధు కింద రూ.15,000 ఇస్తామని చెప్పి ఎన్ని ఎకరాలకు ఇచ్చారో లెక్క చెప్పాలని, కొనుగోలు కేంద్రాల్లో రూ.500 బోనస్ ఎంతమందికి ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎంత ఇచ్చినా అది పెట్టుబడి మాత్రమే అవుతుంది తప్ప ఖర్చు కాదని, కానీ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ప్రతిదీ ఖర్చు అనుకుంటోందని విమర్శించారు. ఎరువులపై దాదాపు 80 శాతం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంటే, రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడగానే సరిగ్గా పనిచేయని యాప్‌లను ముందుకు తెచ్చి ఆ వైఫల్యాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని తప్పుపట్టారు. ఎరువుల నిర్వహణ, మార్కెటింగ్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. రైతులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సింది పోయి ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం, రైతులపై లాఠీఛార్జ్ చేయడం, ప్రాజెక్టుల సందర్శనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు ఇప్పటికే అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తున్నారని వెల్లడించారు. ఆసుపత్రుల్లో ఎయిర్ కండీషనర్లు, ఆక్సిజన్ మిషన్లు, ఎక్విప్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, షార్ట్ సర్క్యూట్‌లు, కరెంట్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా జాగ్రత్తగా చూడాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, ఎవరి మానవ తప్పిదం ఉన్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బ్రిక్స్ డిక్లరేషన్‌తో వ్యాపారాలకు కొత్త అవకాశాలు

**బ్రిక్స్ 2026 న్యూఢిల్లీ డిక్లరేషన్: భారతీయ వ్యాపారాలు, నిపుణులకు కొత్త అవకాశాలు**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
బ్రిక్స్ 2026 న్యూఢిల్లీ డిక్లరేషన్ వ్యాపారాలు, మార్కెట్లు, కార్పొరేట్ పాలన రంగాల్లో పనిచేసే నిపుణులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశముందని భావిస్తున్నారు. ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈల పోటీతత్వం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాతావరణ ఆర్థిక సహాయం, సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి అంశాలకు ఈ డిక్లరేషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు.
పత్రంలోని వివరాల ప్రకారం, బ్రిక్స్ డిక్లరేషన్లు సంప్రదాయంగా సభ్య దేశాల ఏకాభిప్రాయంతో ఆమోదించబడుతున్నాయి. 140 పేరాగ్రాఫ్‌లతో రూపొందించిన న్యూఢిల్లీ 2026 డిక్లరేషన్‌ను బ్రిక్స్ చరిత్రలోనే అత్యంత విస్తృతమైన డిక్లరేషన్‌గా పేర్కొన్నారు. అంతేకాకుండా జూ+ --- పర్యావరణ, సామాజిక, పాలన చట్రాన్ని ప్రధాన అజెండాలో కేంద్రంగా ఉంచిన తొలి కీలక బ్రిక్స్ పత్రంగా ఇది నిలిచింది.
డిక్లరేషన్‌లో మరో ముఖ్యాంశంగా భారత్ ప్రవేశపెట్టిన ‘బ్రిక్స్ కంటిన్యూటీ అండ్ ఇంప్లిమెంటేషన్ మెకానిజం’ నిలిచింది. డిక్లరేషన్‌లో సభ్య దేశాలు చేసిన హామీలు, నిర్ణయాలను అమలు చేయగల విధానాలుగా మార్చేందుకు ఈ వ్యవస్థ దోహదపడేలా రూపొందించారు.
వ్యాపారాలకు కొత్త ఆర్థిక వ్యవస్థ
ప్రపంచ విలువ గొలుసుల్లో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు మరింత విస్తృతమైన, సమానమైన భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరాన్ని డిక్లరేషన్ స్పష్టం చేసింది. దీనివల్ల భారతీయ కంపెనీలకు తయారీ, సాంకేతికత, సేవలు, అంతర్జాతీయ సరఫరా గొలుసుల రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.
స్థిరమైన సరఫరా, విలువ గొలుసులు, పరస్పరం అనుసంధానించగల ప్రమాణాలపై పెట్టిన దృష్టితో భారతీయ వ్యాపార సంస్థలు భవిష్యత్తులో పన్నులు, కస్టమ్స్, పోటీ చట్టాలు, మేధో సంపత్తి హక్కులు, వివాద పరిష్కారం వంటి అంశాల్లో ఉమ్మడి ప్రమాణాలు, వ్యవస్థల పరిధిలో మరింతగా పనిచేయాల్సి రావచ్చు.
ఎంఎస్‌ఎంఈ రంగానికి డిక్లరేషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం



ఇచ్చారు. ఆర్థిక సహాయం, డిజిటలైజేషన్, పారిశ్రామిక సామర్థ్యాల పెంపు, వాణిజ్య సులభతరం వంటి అంశాలకు సంబంధించిన కట్టుబాట్లు చిన్న, మధ్యతరహా సంస్థలకు కొత్త వ్యాపార అవకాశాలను తెరవవచ్చని భావిస్తున్నారు.
సాంకేతికత, సైబర్ భద్రతపై దృష్టి
డిక్లరేషన్‌లో పేర్కొన్న సాంకేతిక అజెండాలో కృత్రిమ మేధస్సు (ఌ×), ఇండస్ట్రీ 4.0, రోబోటిక్స్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, శాస్త్రీయ పరిశోధన, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక రంగాలు ఉన్నాయి.
హైస్పీడ్ బ్రిక్స్ కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆర్థిక రంగంలో సమన్వయంతో కూడిన సైబర్ రెసిలియన్స్ కార్యక్రమాలు సహా ఉమ్మడి డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిని కూడా ఇందులో ప్రస్తావించారు.
భారతీయ కార్పొరేట్ సంస్థల దృష్టిలో దేశాల మధ్య డేటా ప్రవాహాలు, డిజిటల్ కార్యకలాపాల భద్రత, సైబర్ ఘటనల నిర్వహణ వంటి అంశాలు కంపెనీల బోర్డు స్థాయిలో మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది.
సుస్థిరత, వాతావరణ ఆర్థిక సహాయం
వాతావరణ మార్పులకు సంబంధించిన అంశాలకు డిక్లరేషన్‌లో ప్రముఖ స్థానం కల్పించారు. ఇందులో బ్రిక్స్ కార్బన్ మార్కెట్స్ పార్ట్‌నర్‌షిప్, పునరుత్పాదక ఇంధన సహకారం, హైడ్రోజన్ ఎకోసిస్టమ్స్, కీలక ఖనిజాలు, సర్క్యులర్ ఎకానమీ విధానాలు, వాతావరణ మార్పులను తట్టుకునే మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయి.
దీంతో ఇంధనం, తయారీ, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఫైనాన్స్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారతీయ కంపెనీలు భవిష్యత్తులో కార్బన్ మార్కెట్లలో భాగస్వామ్యం, గ్రీన్ ఫైనాన్స్ వెల్లడింపులు, వాతావరణ ప్రమాదాల నివేదికలు, రంగాల వారీ సుస్థిరత ప్రమాణాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఏర్పడవచ్చు.
సమ్మిళిత వృద్ధి, నైతిక పాలన
ప్రజలను కేంద్రంగా చేసుకున్న సమ్మిళిత అభివృద్ధికి కూడా డిక్లరేషన్ ప్రాధాన్యం ఇచ్చింది. సమానాభివృద్ధికి కంపెనీలు అందిస్తున్న సహకారం, సరఫరా గొలుసుల్లో విభిన్న వర్గాలకు అవకాశాలు, చిన్న వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించడం వంటి అంశాల ఆధారంగా భవిష్యత్తులో వ్యాపార సంస్థల పనితీరును అంచనా వేసే పరిస్థితులు పెరిగే అవకాశం ఉంది.
అవినీతి నిరోధం, అక్రమ ఆస్తుల రికవరీ, పారదర్శకతకు సంబంధించిన సహకారాన్ని కూడా డిక్లరేషన్ ప్రస్తావించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక, నియంత్రణ సహకారం మరింత విస్తరించే కొద్దీ కంపెనీల్లో అంతర్గత నియంత్రణ వ్యవస్థలు, విజిల్‌బ్లోయర్ విధానాలు, నైతిక కార్పొరేట్ పాలన, పారదర్శకత విషయంలో అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది.
కార్పొరేట్ నిపుణులకు కీలక పాత్ర
ఈ కట్టుబాట్ల అమలుకు ప్రభుత్వాల సంకల్పం, వ్యాపార రంగ పెట్టుబడులు, నిపుణుల నుంచి చట్టపరమైన, నియంత్రణపరమైన మార్గదర్శకత్వం అవసరమని పత్రం పేర్కొంది.
కంపెనీ సెక్రటరీలు, చార్టర్డ్ అకౌంటెంట్లు, కాస్ట్ అకౌంటెంట్లు వంటి నిపుణులు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించే అవకాశముంది. ముఖ్యంగా కంపెనీ సెక్రటరీలకు పోటీ చట్టాలు, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ, ఒప్పంద వ్యవస్థలు, ఆర్బిట్రేషన్, డిజిటల్ గవర్నెన్స్, జూ+ రిపోర్టింగ్ వంటి రంగాల్లో బాధ్యతలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.
న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆర్థిక సహకారంలో కొత్త దశకు మార్గదర్శక ప్రణాళికగా అభివర్ణించారు. భారతీయ కార్పొరేట్ సంస్థలకు కొత్త మార్కెట్లు, మూలధనం, సాంకేతికత, సుస్థిర అభివృద్ధి రంగాల్లో అవకాశాలను ఇది అందించగలదని పేర్కొన్నారు.
మారుతున్న వ్యాపార వాతావరణంలో కంపెనీలకు సరైన దిశానిర్దేశం చేయడంలో చట్టపరమైన, నియంత్రణపరమైన, కార్పొరేట్ పాలనపై బలమైన అవగాహన కలిగిన నిపుణులు కీలక పాత్ర పోషించగలరని వ్యాసం పేర్కొంది.
--- మహదేవ్ తిరునగరి, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ
ఈ వ్యాసంలో వ్యక్తపరిచిన అభిప్రాయాలు రచయిత వ్యక్తిగతమైనవి మాత్రమే; అవి ×జూ× అభిప్రాయాలు కావు.

# పర్యాటక ప్రాంతాల్లో జాతీయ చలనచిత్ర అవార్డులు

పేజీ ప్రింట్ బటన్
తదుపరి జాతీయ చలనచిత్ర అవార్డుల కోసం ఉత్తమ పర్యాటక ప్రాంతాలను ప్రతిపాదించండి: రాష్ట్రాలకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆహ్వానం
కాన్ఫరెన్స్ హాళ్లకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు జాతీయ చలనచిత్ర అవార్డులు: అశ్విని వైష్ణవ్
ఢిల్లీ, సెప్టెంబర్ 22, 2026:
దేశంలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాలకు జాతీయ స్థాయి కార్యక్రమాలను తీసుకెళ్లాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృక్పథం స్ఫూర్తితో జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాలను దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
మీడియాతో మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్, “గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి స్ఫూర్తితో జాతీయ చలనచిత్ర అవార్డులను దేశంలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్తున్నాం” అని చెప్పారు.
ఏక్తా నగర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ పర్యాటక ప్రాంతంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం అక్కడ ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు.
ఇలాంటి ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాన్ని భారత రాష్ట్రపతితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న భారతీయ చలనచిత్ర రంగ ప్రముఖులు సందర్శించడం వల్ల ఆ ప్రాంతం గురించి మరింత మంది తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని, ప్రత్యక్షంగా



సందర్శించి అనుభవించే ఆసక్తి కూడా పెరుగుతుందని తెలిపారు.
జాతీయ చలనచిత్ర అవార్డులను కేవలం కాన్ఫరెన్స్ హాళ్లకు పరిమితం చేయకుండా ప్రజలకు మరింత చేరువ చేయడం, అదే సమయంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం తమ లక్ష్యమని మంత్రి వివరించారు.
జాతీయ చలనచిత్ర అవార్డుల నిర్వహణకు తమ రాష్ట్రాల్లోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని అన్ని రాష్ట్రాలను అశ్విని వైష్ణవ్ ఆహ్వానించారు.
రాష్ట్రాలు సమర్పించే ప్రతిపాదనల్లో అత్యుత్తమ సదుపాయాలతో పాటు, ప్రతిపాదిత పర్యాటక ప్రాంతం 360 డిగ్రీల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక కూడా ఉండాలని ఆయన సూచించారు.
ఎంపికైన రాష్ట్రం ప్రతిపాదించిన పర్యాటక ప్రాంతంలో తదుపరి జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భారత్ జీ20 సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చిన సందర్భాన్ని మంత్రి గుర్తుచేశారు. అప్పుడు జీ20 కార్యక్రమాలను దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి, అనేక రాష్ట్రాల్లో నిర్వహించారని తెలిపారు.
అదే విధంగా సినిమా రంగం, పర్యాటక రంగాన్ని ఎలా అనుసంధానించవచ్చనే విస్తృత ఆలోచనలో భాగంగానే జాతీయ చలనచిత్ర అవార్డులను కూడా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.
సినిమా, పర్యాటక రంగాలను ఒకే వేదికపైకి తీసుకురావడం వల్ల సంబంధిత పర్యాటక ప్రాంతానికి ప్రయోజనం కలుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. అదే సమయంలో జాతీయ చలనచిత్ర అవార్డులు కాన్ఫరెన్స్ హాళ్లకే పరిమితం కాకుండా దేశంలోని వాస్తవ పర్యాటక ప్రదేశాలకు చేరుకుని ప్రజలకు మరింత దగ్గరవుతాయని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారు




**ఎంపీ ఈటెల రాజేందర్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారని, ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. రాజకీయ డ్రామాలు ఆపండని, మిమ్మల్ని చూసి ప్రజలు అసహించుకుంటున్నారని
మండిపడ్డారు. పంటలు ఎండడం చూస్తుంటే పల్లె పల్లెల పల్లేర్లు మొలిచాయని అనే పాట గుర్తుకు వస్తుందన్నారు. ?ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది,
పోయేకాలం వచ్చిందని ఎద్దేవా చేశారు. గోదావరిలో నీళ్లు పారుతున్నప్పుడు ఎత్తి పోయకుండా కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇది అని ఎంపీ అన్నారు. ఒకపక్క నీళ్లు లేక మరోపక్క కరెంటు కోతలతో పంటలు ఎండుతుంటే.. రోమ్ నగరం తగలబడుతుంటే పిడేలు వహించినట్లు ఉందని రేవంత్ రెడ్డి వ్యవహారం అన్నారు. జూరాల నీళ్లు ఇవ్వాలని వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.
ప్రతిపక్ష నేతలను నిర్బంధించడం ఆపి రైతులకు నీళ్లు, కరెంటు ఇవ్వాలని ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు.

## స్వచ్ఛత హీ సేవా--2026కు శ్రీకారం

**పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు చేపట్టిన కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ**





**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
దేశవ్యాప్తంగా పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ‘స్వచ్ఛత హీ సేవా--2026’ కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని సంస్థల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రచారం కొనసాగనుంది.
ఈ ఏడాది ‘స్వచ్ఛత మే సహభాగ్ -- స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్’ అనే నినాదంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పరిశుభ్రతను సమష్టి బాధ్యతగా భావిస్తూ ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడమే దీని ప్రధాన లక్ష్యమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.
ప్రచారంలో భాగంగా కార్యాలయ ప్రాంగణాలు, విద్యాసంస్థల క్యాంపస్‌లు, ప్రజా ప్రదేశాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, పౌర బాధ్యత, పరిశుభ్రమైన అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ఉద్యోగులు, విద్యార్థులు, పౌర సమాజ సంస్థలు, స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తున్నారు.
కార్యక్రమాల ప్రారంభంలో భాగంగా సెప్టెంబర్ 18న న్యూఢిల్లీలోని నేతాజీ నగర్ జీపీఓఏ--3లో థీమ్ ఆధారిత ఆర్ట్ పోస్టర్ తయారీ పోటీ నిర్వహించారు. జౌళి మంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాల అధిపతులు కార్యాలయాల్లోని సెక్షన్లను సందర్శించి పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు.
ఉద్యోగులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ‘స్వచ్ఛత హీ సేవా--2026’ లక్ష్యాలను విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## నందిగామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం: ఎమ్మెల్యే



నందిగామ గ్రామీణం : నందిగామ పట్టణంలోని వాసవి మార్కెట్‌లో నిర్వహించిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై, ప్రతి కార్యక్రమంలో భాగస్వామిగా ఉంటూ నందిగామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నందిగామ నియోజకవర్గంలో ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించే కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.

త్రినేత్ర తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 23,2026
www.trinetnews.com

# ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ శంఖారావం

ఆత్మకూరులోని ఎల్.వి. ఫంక్షన్ హాల్‌లో శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీవిస్తృతస్థాయి సమావేశం భారీ జనసందోహం మధ్య ఘనంగా జరిగింది. ఆత్మకూరు పట్టణం, మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో హాల్ కిక్కిరిసిపోయింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై చక్రపాణిరెడ్డి దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రశ్నిస్తూ ప్రభుత్వ తీరుపై సమాధానం చెప్పాలని



డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కమిటీ సభ్యులకు ఐడీ కార్డులు పంపిణీ చేసిన చక్రపాణిరెడ్డి ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో సముచిత అవకాశం కల్పిస్తామని, ఎన్నికల సమయంలో ప్రత్యర్థుల బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అధికారులు చట్టపరమైన పరిధి దాటితే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మాజీ హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- మండల వ్యాప్తంగా పదకొండు వేలకు పైగా కార్డులు జారీ
- గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు వెల్లడి
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి

అనంతగిరి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి హాజరై లబ్ధిదారులకు స్వయంగా కొత్త స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతగిరి మండల వ్యాప్తంగా 11 వేలకు పైగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని, కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారు లక్ష



కార్డులను జారీ చేసినట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏళ్ల తరబడి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొన్నారని ఆమె విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాకే ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం



చూపామని తెలిపారు. మీ-సేవ కేంద్రాల ద్వారా ఎవరైనా తమ ప్రక్రియలు పూర్తి చేసుకుని నూతనంగా కార్డులో పేర్లు ఎక్కించుకోవచ్చని, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, సివిల్ సప్లై శాఖ అధికారులు, ఎమ్మార్వో కరుణాకర్, ఎంపీడీవో సుష్మ, స్థానిక సర్పంచ్ నాగేంద్రమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రామాపురంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషితో ఈ కార్యక్రమం అమలవుతోందని పేర్కొన్నారు. గతంలో అర్హులకు కార్డులు అందకపోవడం, కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు లేకపోవడం వంటి సమస్యలు



ఉండేవని, ప్రస్తుతం కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు కొత్తగా జన్మించిన పిల్లల వివరాలను కూడా నమోదు చేసి స్మార్ట్ కార్డులు అందిస్తున్నామని వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామాపురం సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, రేషన్ డీలర్లు తిప్పిరిశెట్టి దశరథ, వేమూరి కృష్ణయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లబోతు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల వెంకటేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు షేక్ రహీం తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన రాములకు సన్మానం

పరిగి మండల పరిధిలోని సయ్యద్ పల్లి గ్రామానికి చెందిన రావులపల్లి రాములు సామాజిక సేవ, విద్య, బాలల సంక్షేమం, ఆపరేషన్ మూస్ కాల్, ఎం.వి.ఎఫ్ తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు, చిన్నారులకు సేవ కార్యక్రమాలు చేసినందుకుగాను ఈనెల 13న న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో గౌరవ



డాక్టరేట్ పట్టా లభించినందుకు తోటి సహ ఉద్యోగులు ఎంవిఎఫ్ ఫౌండేషన్ ఆర్గనైజర్ తిరుపతయ్య, కుల్కచర్ల మండలం ఇన్చార్జి నర్సింలు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బోధ్‌నగర్ గణేష్ మండపంలో మహిళల విఘ్నేశ్వరునికి కుంకుమార్చన ఘనంగా జరిగింది



సికింద్రాబాద్ బోధ్‌నగర్ గణేష్ మండపం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో వినాయకునికి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. మహిళలు అందరూ కలిసి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి కుటుంబాల ఆయురారోగ్యాలు, సుఖశాంతి కోసం మహిళలు సామూహికంగా ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డి. నాగలక్ష్మి గారు, టి. కౌశల్య గారు, టి.లక్ష్మి గారు, వి.ఆదిలక్ష్మి గారు, వి.శోభ గారు, ఎస్. పరమేశ్వరి గారు, ఎం.లావణ్య గారు, ఎం. సమంత బాబితా గారు, టి.భవాని గారు, టి.సంజన గారు, టీ.శాంతి గారు, టి.కావ్య గారు, వి.జోష్ణ గారు, వి.అఖిల గారు, ఎస్.సునీత చైతన్య గారు, ఆర్.కావేరి గారు, ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. మహిళలు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి కుంకుమార్చన మంగళహారతులు భజనలు పాటలతో ఘనంగా ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.

# పాములపాడు, వెలుగోడు, గడివేముల మండలాల్లో లో-లెవల్ వంతెనల స్థానంలో ఎత్తైన బ్రిడ్జిలు నిర్మించాలి - ప్రజల డిమాండ్



పాములపాడు, వెలుగోడు, గడివేముల మండలాల్లోని మద్దూరు-వేంపెంట, వేల్పనూరు,కృష్ణానగర్-మద్దూరు గ్రామాల మధ్య ఉన్న లో-లెవల్ బ్రిడ్జిలపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులపై ఉన్న ఈ వంతెనల వల్ల పాఠశాల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం లింకు రోడ్లపై ఉన్న లో-లెవల్ బ్రిడ్జిలపై నీరు అధికంగా ప్రవహించడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.
వర్షాకాలంలో నీటి ప్రవాహం మరింత పెరిగి గ్రామాల్లోకి నీరు వచ్చే పరిస్థితి నెలకొందని, కావున ప్రభుత్వం స్పందించి లో-లెవల్ బ్రిడ్జిలను తొలగించి వాటి స్థానంలో ఎత్తైన బ్రిడ్జిలు నిర్మించాలని పాములపాడు, వెలుగోడు, గడివేముల మండలాల ప్రజలు కోరుతున్నారు.

# గణనాథుడి సన్నిధిలో మహా అన్నప్రసాదం!

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ధరావత్ వినోద్ నాయక్



కారేపల్లి:వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్త తండ గ్రామంలోని గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అనుచరుడు ధరావత్ వినోద్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతోజరుపుకోవాలని కోరారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తి, సేవాభావంతో కార్యక్రమాన్ని విజయవంతం

# భక్తిశ్రద్ధలతో మహా గణేశునికి పూజలు



ముషీరాబాద్, బకరంలో అంజిరెడ్డి--కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ప్రత్యేక పూజలు

ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని బకరంలో అంజిరెడ్డి, కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మహా గణేశుని మండపంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మహా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటేలా గణేశ్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం నిర్వాహకులు అంజిరెడ్డి, కళ్యాణ్‌రెడ్డి నగేష్ ముదిరాజ్‌ను శాలువాతో సత్కరించి, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రామవరం గర్వించదగిన విజయం! ??



మన ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ రామవరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పులిగిల్ల పావని, సాఫ్ట్‌బాల్ బఅఁవతీ 14 క్రీడ విభాగంలో మీ ఈ నెల 19మరియు 20 నిజామాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడంతో పాటు, జనగామ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా నాయకత్వం వహించి తన ప్రతిభను చాటి తిరిగి పాఠశాలకు వచ్చిన సందర్భంగా సన్మానించారు పాఠశాల ఎవీ వెంకటయ్య లి మరియు ఫ్రా.జు.ఎ సాయి కుమార్ తెలిపారు

తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలతో రాష్ట్ర స్థాయిలో రామవరం పాఠశాలకు, గ్రామానికి మరియు జనగామ జిల్లాకు గర్వకారణంగా నిలిచిన పావనికి గ్రామ సర్పంచ్ గిరాగని క్రాంతి కుమార్ గౌడ్ అభినందనలు తెలిపారు

భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ సర్పంచ్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# ఆటపాటల నడుమ బాబూజీనగర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

సికింద్రాబాద్, బాబూజీనగర్ కాలనీలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.



ఆర్గనైజర్ మహేష్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ పట్నం సాయి ముదిరాజ్, డాన్ సాయి, మధుసూదన్ యాదవ్, ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. డోలు సప్పులు, డీజేలు, ఆటపాటల నడుమ శోభాయాత్రగా విఘ్నేశ్వరుడిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారాహి కన్‌స్ట్రక్షన్స్ సాయి కృష్ణ గారు విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులు గణపతి బప్పా మోరియా నినాదాలతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని పూర్తి చేశారు.

# మహంకాళి యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి పూజలు

మహంకాళి యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా గణనాథుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఓల్డ్ మహంకాళి టెంపుల్ సమీపంలో గణనాథుడి మండపాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞయ్ యాదవ్, చిన్న యాదవ్, మధన్ యాదవ్, నరేష్, మదేశ్, పరుశురాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 23,2026
www.trinetnews.com

# శ్రీకాంత్ అన్నకు జేఎంఎఫ్ఏ--టీఆర్టీ సభ్యుల ఘన జన్మదిన శుభాకాంక్షలు







**ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన వెంకట్ రాపోలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ట్రైనెట్ న్యూస్):

శ్రీకాంత్ అన్న జన్మదినాన్ని పురస్కరించుకుని జేఎంఎఫ్ఏ--టీఆర్టీ (జీవీఫీూ-ు=) సభ్యులు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి సన్నిధిలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాంత్ అన్న కేక్ కట్ చేసి సభ్యులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.

ఈ సందర్భంగా జేఎంఎఫ్ఏ--టీఆర్టీ సభ్యులు శ్రీకాంత్ అన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు కేక్ తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

వెంకట్ రాపోలు ప్రత్యేకంగా శ్రీకాంత్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాంత్ అన్న జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.

వినాయకుడి ఆశీస్సులతో శ్రీకాంత్ అన్నకు ఆరోగ్యం, ఆనందం, విజయాలు కలగాలని జేఎంఎఫ్ఏ--టీఆర్టీ సభ్యులు ఆకాంక్షించారు. ఆత్మీయుల సమక్షంలో జరిగిన ఈ జన్మదిన వేడుక ఆనందోత్సాహాల మధ్య సాగింది.

# ఆరోగ్యమైన పాదాలే జీవితానికి బలమైన పునాది...

**•హైదరాబాద్ యశోద ఆసుపత్రి హైటెక్ సిటీ వైద్యుడు ఆదిత్య సోమయాజి...**




జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో యశోద ఆసుపత్రి హైటెక్ సిటీ బ్రాంచ్. వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు....

ఈ సందర్భంగా

డాక్టర్ ఆదిత్య సోమయాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో యశోద ఆస్పత్రి అనతి కాలంలోనే చాలా పెద్ద ఆసుపత్రిగా అవతరించింది.. హైదరాబాద్ నగరంలో మొదట మలక్పేట, సోమాజిగూడ, సికింద్రాబాద్ లలో బ్రాంచులు ప్రారంభించి వైద్య సేవలను అందిస్తుంది.. అయితే గత నాలుగు సంవత్సరాల క్రితం హైటెక్ సిటీలో కూడా యశోద ఆసుపత్రి కొత్త బ్రాంచ్ ప్రారంభించింది.. ఇందులో ఎన్నో ఆధునిక సాంకేతికతతో కూడిన సదుపాయాలు ఉన్నాయి.. అత్యాధునిక ఇంప్లిమెంట్లు 3ు ప్రింటింగ్ సాంకేతికతతో పాటు ఇంకా ఎన్నో ఆధునితన సౌకర్యాలు ఉన్నాయి.. ఆసియాలోనే అతిపెద్ద ఆసుపత్రిగా గుర్తింపు పొందుతుంది.

చాలా క్లిష్టమైన ఎన్నో కేసులను పరిష్కరించడం జరిగింది.

క్రీడాకారులకు సహజంగా వచ్చే యాంకిల్ జాయింట్ మార్పిడి మరియు ఎముకలు విరిగిన పాద సమస్యలు వచ్చిన పాదాలు తరచుగా మారడం ఎముకలలోపాలకు సరైన చికిత్స ద్వారా ఆధునిక ఫిజియోథెరపీ మరియు పునరావాస చికిత్స, మడమ నొప్పి, పాదరక్షలు సరిగ్గా ధరించకపోవడం వలన వచ్చే పాదం నొప్పులు మరియు మధుమోహ రోగుల నిర్లక్ష్యం వలన వచ్చే సమస్యలు పాదాలు క్రమం తప్పకుండా పరిశీలించుకోకపోవడం వల్ల వచ్చే అనేక రకాల సమస్యలకు ఈ ఆసుపత్రిలో నివారణ సాధ్యమవుతుంది. దాదాపు 400 రోబోటిక్ సర్జరీలు ఆస్పత్రిలో జరిగాయి.

చాలా క్లిష్టం అయిన కేసు లు ఎన్నో పరిష్కరించారు..

ప్రస్తుతానికైతే ఆస్పత్రిలో ఉద్యోగుల హెల్త్ ఇన్సూరెన్స్ ఉపాధ్యులకు మాత్రం వర్తిస్తుంది..

త్వరలో రెవెన్యూ వారివి కూడా ఆసుపత్రి ఆమోదిస్తుంది.. అని తెలిపారు

# నిరుద్యోగులు ప్రతి ఉద్యోగ , ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**•సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



మంగళవారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో జరిగిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ముఖ్య అతిథిగా పాల్గొన్ని

ఈ ఇంటర్వ్యూ కు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వెల్దండ , కల్వకుర్తీ, ఆమనగల్ మాడ్గుల.కడ్తాల్ . మండల నుండి నిరుద్యోగ యువత హాజరయ్యారు.

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ డ్రైవ్లు నిరంతరంగా కొనసాగుతాయన్నారు.

ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అర్హత, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాబ్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర.మహేష్, శ్రీనివాస్ .ఐక్యత పౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాల పంపిణీ





కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి. హైదరాబాద్లోని తమ నివాసంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి (జవీ=ఫ్) చెక్కులు మరియు ఎల్ఓసీ మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన సహాయాన్ని సకాలంలో అందేలా సంబంధిత నాయకులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే. సూచించారు.

అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో హౌసింగ్కు సంబంధించిన పూర్తి వివరాలపై హౌసింగ్ శాఖ అధికారులు, ఏఈలు మరియు ఎంపీడీవోలతో ఎమ్మెల్యే. సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా సహాయం అందేలా పెండింగ్లో ఉన్న అంశాలు, మంజూరైన ఇళ్లు, నిర్మాణ దశలు తదితర వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని అధికారులను ఆదేశించారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే. సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఈలు హరి, సురేష్; ఎంపీడీవోలు సీత, గీత, సుజాత, సులోచన, జయరాం, విజయలక్ష్మి, శంకర్; మున్సిపల్ కమిషనర్లు మహమూద్, రాఘవేందర్ రెడ్డి; హౌసింగ్ ఏఈలు హరి, సురేష్, కేదార్నాథ్, పల్లవి, శాలిని, చక్రి, పృథ్వీరాజ్, క్రాంతి; మున్సిపాలిటీల ఏఈలు. తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ నంది పురస్కార గ్రహీత హింగే భాస్కర్కు ఘన సన్మానం



వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి 'స్వర్ణ నంది పురస్కారం' అందుకున్న రైతు నాయకుడు హింగే భాస్కర్ను మంగళవారం మండల రైతు వేదికలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏడీఓ ఆదిరెడ్డి భాస్కర్ను శాలువాతో సత్కరించి అభినందించారు.రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి హింగే భాస్కర్ చేస్తున్న కృషిని అధికారులు ప్రశంసించారు. రైతుల సంక్షేమం కోసం మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ఏవో రాజ్కుమార్, ఏఈఓ జక్కుల బాబు, పున్నం చందర్, రైతు నాయకులు షేక్ హుస్సేన్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే పనులు వేగవంతం చేయాలి: సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట .




పినపాక మండలం సున్నంవారి గూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనుల పురోగతి, భూ హద్దుల నిర్ధారణ, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ, అసైన్మెంట్, అటవీ భూములు కలిసి ఉన్న ప్రాంతాల్లో రికార్డుల ఆధారంగా భూ హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని అధికారులకు సూచించారు. రీ-సర్వే పనులను వేగవంతం చేసి నెలన్నరలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్తులు, రైతులతో మాట్లాడి రీ-సర్వేకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సర్వేయర్ నరేష్, జిపిఓలు, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గణపయ్యలను దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు...



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య పట్టణంలో వివిధ రూపాలలో కొలువైన గణనాథులను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రతి సంవత్సరము మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకుంటూ స్వామివారి కృపకు పాత్రులమవుతున్నాము.. ఎంతో శ్రద్ధతో స్వామివారిని పూజించడం వలన మనకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తారని ఈ ఉత్సవాలలో జరిగే అన్నదాన కార్యక్రమం ఎంతోమంది పేదల కడుపు నింపుతుంది.. ప్రతిరోజు స్వామి వారి పేరుపై పేదవారి కడుపు నిండడం ఆనందంగా ఉంది. రాష్ట్రంలో ఎవరు కూడా కడుపు మాడ్చుకోకుండా ఉండాలంటే సరైన కాలంలో వర్షాలు పడి పంటలు చేతికి రావాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర అభివృద్ధి వైపు ప్రయాణించాలని ఆయన గణనాధుని కోరుకుంటున్నట్లు చెప్పారు..

ఆయన వెంట పిసిసి సెక్రెటరీ ముఖేష్ ఖన్నా, సునీల్ కుమార్ సింగ్, రాజేష్ ఖన్నా, తిరుపతి, సన్నీ, సంతోష్ తదితరులు ఉన్నారు.

# బిజెపి మండల అధ్యక్షులు పాండు ను సన్మానించిన ఆచారి



తనపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి నీలకంఠ పాండు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ జాతీయ నేత తల్లోజు ఆచారి.ఆశీర్వాదాలు తీసుకుని, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నీలకంఠ పాండు తన నూతన బాధ్యతలకు మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని సంకల్పించారు.

ఈ సందర్భంగా నీలకంఠ పాండు మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు. తల్లోజు ఆచారి. ఆశీర్వాదం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సహకారంతో తలకొండపల్లి మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తాను" అని తెలిపారు.

పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నీలకంఠ పాండు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి .గోరటి నర్సింహ్మ.జిల్లా కౌన్సిల్ సభ్యులు. లక్ష్మణ్.మాజీ ఉప సర్పంచ్ అనిల్. పడకల్ ఉపసర్పంచ్. రాఘవేందర్. భగీరథ బో శ్రీను. శ్రీకాంత్.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ



భక్తులకు అన్న ప్రసాద వితరణ

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీనగర్ పటేల్ యూత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద మరియు మహాలక్ష్మి వీధిలోని ఛత్రపతి శివాజీ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు

అనంతరం భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించి వినాయక ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు వినాయక ఉత్సవాలు భక్తి ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం వార్డు సభ్యులు చెప్యాల గణేష్ ఉప్పులటి గణేష్ పార్టీ సీనియర్ నాయకులు మంచే రాజేశం కంటే రెడ్డి దయ్యాల కమలాకర్ దయ్యల పెద్దులు గొల్లెం నర్సింగ్ బోయిని చంద్రయ్య,మీసాల అజయ్ కొడగంటి శ్యామ్ గెంటె ప్రశాంత్ తర్రే తిరుపతి అల్లూరి గంగారెడ్డి నేవూరి నగేష్ చిట్యాపురం నర్సయ్య ఆకుల గంగాధర్ గసికంటి కొండయ్య తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎం. సతీష్ కుమార్

**దేవతపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అభినందనల వెల్లువ**




నాంపల్లి: నాంపల్లి మండలం దేవతపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సతీష్ కుమార్ నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు విద్య పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఎం.సతీష్ కుమార్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా భావిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఎం.సతీష్ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం దేవత్ పల్లి గ్రామంతో పాటు నాంపల్లి మండలానికే గర్వకారణమని అన్నారు.

ఈ సందర్భంగా ఎం.సతీష్ కుమార్కు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుని విద్యారంగంలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# గణపయ్యలను దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి.. ...



జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి కుటుంబంతో పట్టణంలో వివిధ రూపాలలో కొలువైన గణనాథులను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రతి సంవత్సరము మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకుంటూ స్వామివారి కృపకు పాత్రులమవుతున్నాము.. ఎంతో శ్రద్ధతో స్వామివారిని పూజించడం వలన మనకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తారని ఈ ఉత్సవాలలో జరిగే అన్నదాన కార్యక్రమం ఎంతోమంది పేదల కడుపు నింపుతుంది.. ప్రతిరోజు స్వామి వారి పేరుపై పేదవారి కడుపు నిండడం ఆనందంగా ఉంది. రాష్ట్రంలో ఎవరు కూడా కడుపు మార్చుకోకుండా ఉండాలంటే సరైన కాలంలో వర్షాలు పడి పంటలు చేతికి రావాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర అభివృద్ధి వైపు ప్రయాణించాలని ఆయన గణనాధుని కోరుకుంటున్నట్లు చెప్పారు..

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 23,2026
www.trinetnews.com

## శయన గణపతిగా ఉత్తిష్ఠ గణపతి.. ఘనంగా నవరాత్రి ఉత్సవాల ముగింపు

- 21 కిలోల పుట్టతేనెతో ఉత్తిష్ఠ గణపతికి మధురాభిషేకం
- మహా పూర్ణాహుతితో ముగిసిన ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాలు



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి.తొమ్మిదో రోజు ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తిష్ఠ గణపతికి కాకతీయుల కాలం నాటి ప్రాచీన కోనేరు తీర్థ బిందాభిషేకం, 21 కిలోల పుట్టతేనెతో మధురాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సిద్ధిబుద్ధి గణపతిగా అలంకరించి పుష్పార్చన, చక్కెర పొంగలి నైవేద్యం, నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు.యాగశాలలో గణపతి, నవగ్రహ, రుద్ర సహిత పంచసూక్త జయాది హోమాలను నిర్వహించారు. వివిధ రకాల గంధపు చెక్కలు, సహస్ర మోదకాలు, ఖర్జూర, అంజీర, తెల్ల ఆవాలు, తోకమిరియాలు, నవధాన్యాలు, పట్టువస్త్రాలతో నవగ్రహ మూలమంత్రయుక్తంగా తొమ్మిది రోజులపాటు నిర్వహించిన యాగాన్ని మహా పూర్ణాహుతితో సంపూర్ణం చేశారు.అనంతరం కూష్మాండ బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.తొమ్మిది రోజులుగా యోగపురుషుడైన గణపతిని ఆరాధించి చివరి రోజున శయన గణపతిగా సేవించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని ఆలయ వర్గాలు తెలిపారు.శయన గణపతిని సేవించిన భక్తులకు సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు.మంగళ వాయిద్యాలతో వాహన సేవ

సిద్ధిబుద్ధి వినాయకుడిని మంగళ వాయిద్యాల నడుమ జింక వాహనంపై అధిష్ఠింపజేసి కాపువాడ, కటికవాడ, బ్రాహ్మణవాడ తదితర పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. భక్తులు మంగళహారతులతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు.నృత్య కళాకారులకు బహుమతులు

తొమ్మిది రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న సుమారు 150 మంది కూచిపూడి, కథాకళి, భరతనాట్యం నృత్య కళాకారులకు సాయంత్రం బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. కాంగ్రెస్ యువజన నాయకుడు దేవర విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గట్టు మహేష్ బాబు సౌజన్యంతో అందించిన షీల్డులు, శాలువాలతో నృత్య కళాకారులు, నృత్య గురువులను సత్కరించారు.మొదటి బహుమతిని తాడూరి రేణుక నృత్య బృందం, రెండో బహుమతిని వేంపల్లి సుధీర్‌రావు ఆధ్వర్యంలోని శివానంద నృత్య కళా ప్రదర్శన బృందం, మూడో బహుమతిని శ్రీనిధి నృత్య కళాబృందం అందుకున్నాయి. హిమాన్వి బృందం, పరమేశ్వర బృందాలకు కన్సొలేషన్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా దేవర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వేయి స్తంభాల దేవాలయంలో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం, భక్తులు ఎంతో ఆరాధనా భావంతో పాల్గొనడం విశేషమన్నారు. దాతల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ఆలయ సిబ్బందిని అభినందించారు.శాస్త్రీయ సంగీతం, నృత్యంలో శిక్షణ పొందిన కళాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అన్నారు. వరంగల్ జిల్లా కళాకారులకు పుట్టినిల్లుగా నిలిచిందని, ఇక్కడ శిక్షణ పొందిన పలువురు కళాకారులు దేశ, విదేశాల్లో ప్రదర్శనలు ఇస్తున్నారని పేర్కొన్నారు.గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించే ఉత్సవాలకు ఆర్యవైశ్య మహాసభల తరఫున తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక క్షేత్రంగా చందవరం

- అంతర్జాతీయ టూరిస్టులను
- ఆకర్షించేలా అభివృద్ధి చేస్తాం
- కలెక్టర్ రాజాబాబు వెల్లడి
- సాంస్కృతికశాఖ డైరెక్టర్ తో కలిసి
- బౌద్ధ స్తూపం వద్ద పర్యటన.





చందవరం బౌద్ధ స్తూపాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ.మల్లికార్జున, ప్రముఖ వైద్యురాలు, టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీతో కలిసి మంగళవారం ఈ స్థూపాన్ని పరిశీలించారు. స్థూపాన్ని వారు ఆసక్తిగా పరిశీలించి ఆసాంతం కలియతిరిగారు. స్థానికులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే రెండో ప్రాముఖ్యమైన ఈ స్థూపం ప్రకాశం జిల్లాలో ఉందన్నారు. ఈ చారిత్రక వైభవాన్ని కాపాడి భావితరాలకు తెలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిని పర్యాటకముగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అంతర్జాతీయ టూరిస్టులు వచ్చేలా చూస్తామన్నారు. ఇక్కడ ఉన్న శిల్పాలను కూడా భద్రపరుస్తామన్నారు. ఇందుకోసమే బుద్ధిజంపైన ఎంతో అధ్యయనం చేసి, ఆయా విషయాలపై అపార జ్ఞానం కలిగి అమరావతిలో నిర్మించిన బుద్ధుని విగ్రహ రూపకల్పనలోనూ కీలకపాత్ర పోషించిన సాంస్కృతికశాఖ డైరెక్టర్ తో కలిసి ఈ ప్రాంతానికి వచ్చినట్లు చెప్పారు. దీనిని అభివృద్ధి చేసేందుకు డి.పి.ఆర్. రూపొందించే కన్సల్టెంట్ సంస్థను కూడా తీసుకువచ్చామన్నారు.

మల్లికార్జున మాట్లాడుతూ క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దం నుంచి క్రీస్తు శకం రెండవ శతాబ్దం మధ్య చాలా గొప్ప స్థితిలో ఉన్న ప్రాంతం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కనుగొన్న 150 స్తూపాలలో ఇదే పెద్దదన్నారు. కాశీ నుంచి కాంచీపురం మధ్యలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న ప్రాంతం కావటం, పక్కనే గుండ్లకమ్మ నది ఉండడం వల్ల ఈ స్థూపం ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. విదేశాల నుంచి కూడా ఇక్కడికి వచ్చి బౌద్ధమతంపై పలువురు పరిశోధనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంతో పాటు సమీపంలోని త్రిపురాంతకం ఆలయాన్ని కూడా ఒక సర్క్యూట్ గా పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రాంత చారిత్రక విశిష్టతను కాపాడుకుంటూ పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్న సాంస్కృతిక శాఖ డైరెక్టరుకు, కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా వారి వెంట పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ జరీనా బేగం, పర్యాటక శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జయదేవ్, ఆర్డిఓ విజయ జ్యోతి కుమారి, డిపిఓ అనుపమ, ఏపీ సీపీడీసీఎల్ ఎస్.ఈ. కె వెంకటేశ్వర్లు, భూగర్భనీటివనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, స్థానిక అధికారులు ఉన్నారు.

## గణనాథుడి సన్నిధిలో కుంకుమార్చన వైభవం.



హిందూ సంప్రదాయంలో కుంకుమ పూజకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. కుంకుమ పూజ కేవలం ఆచారమే కాకుండా భక్తికి, శక్తికి, సౌభాగ్యానికి ప్రత్యేకగా నిలుస్తుందనే నమ్మకంతో మహిళలు ఆచరించే పూజా విధానం. గణపతి నవరాత్రుల వేడుకల్లో భాగంగా పినపాక మండల కేంద్రంలోని వినాయకుడి మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళల చేత భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ మహోత్సవాన్ని పూజారి పత్రి వినోద్, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కుంకుమ పూజ కోసం వచ్చిన మహిళ భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించి కుంకుమ పూజ నిర్వహించే విధానాన్ని, తద్వారా వచ్చే సత్ఫలితాలను వివరించారు. కుంకుమ పూజతో అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, కుటుంబాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, ఐశ్వర్యం కలుగుతుందని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవిస్తారని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతను పెంపొందించేలా వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు ప్రసాదాలు అందజేశారు.అనంతరం సామూహిక హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.భక్తి గీతాలు, మంగళహారతులతో మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో ఉత్సవ సందడి మరింత పెరిగింది.

## వల్లభాపూర్ శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ వల్లభాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.అన్నప్రసాదాన్ని అంబాల వెంకటేశ్వర్లు--సంధ్యారాణి దంపతులు అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు దాత దంపతులను అభినందించి, వారి కుటుంబంపై విఘ్నేశ్వర స్వామి కృప ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు, యువత, యూత్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తూ సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## నిధుల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి : ఎంఈఓ కొమరం నాగయ్య.



పినపాక మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్ఎన్ఏ స్పర్శ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల నోడల్ డీడీఓ, రిసోర్స్ పర్సన్ డి. రామిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు విడుదలైన నిధుల నిర్వహణపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పాఠశాలలకు ప్రభుత్వం విడుదల చేసే నిధులను ఎస్ఎన్ఏ స్పర్శ్ విధానం ద్వారా నిర్వహించడం, ఆర్థిక లావాదేవీలను చేపట్టడం, నిధుల వినియోగంలో పాటించాల్సిన నిబంధనలు, పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన ప్రక్రియలు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు వివరించారు. నిధులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వినియోగిస్తూ, ప్రతి ఆర్థిక లావాదేవీని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.పాఠశాలలకు అందుతున్న నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, సంబంధిత విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయిలో నిధుల నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, సమర్థవంతమైన వినియోగంపై ప్రధానోపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏజీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్. వీరాకుమారి, జెడ్పీహెచ్ఎస్ జానంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, దుగినేపల్లి ప్రధానోపాధ్యాయుడు ఎం. రాంగోపాల్, కేజీబీవీ ఎస్ఓ పద్మతో పాటు మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాలలు, మినీ గురుకులాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవిఘ్నం.. గణేశ నిమజ్జనం! గణేశునికి వీడ్కోలు వందనం



వినాయక నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తులు, ప్రజలు సంతోషాల నడుమ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు.

ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. గణేశ నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

వినాయక నిమజ్జన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజలు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, నిమజ్జన కార్యక్రమంలో భక్తులు జాగ్రత్తలు పాటించాలని కోరారు

## సర్పంచ్ ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా : -చింతలపూడి భాస్కర్ రెడ్డి





తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సదస్సులో నల్గొండ జిల్లా సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని శాంతిగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి నియామకమైనట్లు ఆయన మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ ఎన్నికకు సంబంధించిన నియామక పత్రాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన భాద్యతలను,సర్పంచుల హక్కుల సాధన,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ అవకాశం ఇచ్చిన పంచాయతీ రాజ్ ఛాంబర్ వారికి,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు,జిల్లా సర్పంచుల తోపాటు తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెట్టి చాకిరీకి ఫలితమేది?




మండలంలోని గ్రామ రెవిన్యూ సహాయకుల వెట్టి చాకిరీకి ప్రభుత్వం తగిన ఫలితం ఇవ్వటం లేదని వీఆర్ఏల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్ ఆరోపించారు. గుడ్లవల్లేరులో వీఆర్ఏలు సమ్మెను మంగళవారం కూడా కొనసాగించారు. తమ గౌరవ వేతనాన్ని రూ.10,500నుంచి రూ.21వేలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ నాయకులు చార్లెస్, కిరణ్, ఫైజుల్లా, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్‌పై ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం....



మండలం గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జల జీవన్ మిషన్ 2.0 పథకంపై మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎస్.రూపేష్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జల జీవన్ మిషన్ 2.0 కింద జరుగుతున్న పనుల పురోగతి, లక్ష్యాలు, నాణ్యత తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే ప్రతి గ్రామంలో కూడా నీటి వసతిలో ఎటువంటి లోపాల లేకుండా చూసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్త వహించాలని కోరారు.




# క్రికెట్‌తోనే భారత్‌కు తొలి స్వర్ణం..

## ఫైనల్‌లో శ్రీలంకపై ఘన విజయం

ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం లభించింది. మహిళల క్రికెట్ ఫైనల్‌లో హర్మన్ ప్రీత్ సేన అద్భుత విజయంతో పసిడిని సొంతం చేసుకుంది. తుది పోరులో శ్రీలంకపై 147 పరుగుల తేడాతో టీమ్ఇండియా గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 216/3 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో శ్రీలంక 69 రన్స్‌కే ఆలౌటైంది. దీంతో శ్రీలంక రజతంతో సరిపెట్టుకుంది. అంతకుముందు జరిగిన కాంస్య పోరులో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించింది.

**బౌలర్ల దెబ్బకు..**

భారత్ నిర్దేశించిన భారీ లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంకకు ఏదీ కలిసిరాలేదు. టీమ్ఇండియా బౌలర్ల దెబ్బకు బెంబేలెత్తిపోయారు. ఓ వైపు ఆ జట్టు సారథి చమరి ఆటపట్టు (29) ఒంటరి పోరాటం చేసింది. ఆమెనే శ్రీలంక తరఫున టాప్ స్కోరర్. దీప్తి శర్మ (3/6), షఫాలీ వర్మ (2/3) శ్రీ చరణి (2/13), శ్రేయాంక పాటిల్ (2/9) దెబ్బకు శ్రీలంక ఏ దశలోనూ పోటీలో లేదు. ఇమేషా దులాని (3), హాసిని (0), కవిష దిల్హారి (11), హర్షిత (0), కౌషని (14), హన్సిమ (1), సుగందిక (3) పరుగులు చేశారు.

**బ్యాటింగ్‌లో మెరుపులు**

శ్రీలంకపై ఇప్పటికే ఆసియా కప్‌లో గెలిచి ఊపుమీదున్న టీమ్ఇండియా.. ఈ ఫైనల్స్‌లోనూ అదే జోరు చూపించింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యం ఉంచింది. షఫాలీ వర్మ (48: 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు)తో కలిసి ఓపెనర్ స్మృతి మంధాన (79: 45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) తొలి వికెట్‌కు 99 పరుగులు జోడించింది. ఈ క్రమంలో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధాన ఘనత సాధించింది. షఫాలీ హాఫ్ సెంచరీ ముంగిట ఔటైంది. అయితే, ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19)తో మంధాన ఇన్నింగ్స్‌ను నడిపించింది. స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ పెవిలియన్‌కు చేరినా.. రిచా ఘోష్ (49లి: 22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) మాత్రం ఎదురు దాడి చేసింది. ఓవైపు భారతి (7లి)ను నాన్‌స్ట్రైకింగ్‌కు పరిమితం చేసిన రిచా.. ఆఖరి మూడు ఓవర్లలో భారత్‌కు యాభై పరుగులను అందించింది. శ్రీలంక బౌలర్లలో సుగందిక, కవిష, ప్రబోద తలో వికెట్ తీశారు.

# జపాన్‌తో చారిత్రక మ్యాచ్.. భారత్‌దే విజయం



ఆసియా క్రీడల్లో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగబోతున్న టీమ్ఇండియా.. అంతకంటే ముందే విజయాల బోణీ కొట్టింది. ఆసియా క్రీడల ఆతిథ్య దేశం జపాన్‌తో జరిగిన చారిత్రక తొలి టీ20 మ్యాచ్‌లో (జ్రూచీ జం ×చీణ ు20) భారత్ విజయం సాధించింది. వర్షం కారణంగా 5 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో.. జపాన్‌పై టీమ్ఇండియా (ుఘుఎ ×అుఖు) 2 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత ఐదు ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 32 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ మరోసారి డకౌట్ అయ్యాడు. సంజూశాంసన్ (9), ఇషాన్ కిషన్ (3) కూడా విఫలమయ్యారు. శ్రేయస్ అయ్యర్ (16) ఫర్వాలేదనిపించాడు. జపాన్ బౌలర్లలో ఛార్లీ హరా-హింజే రెండు వికెట్లు తీయగా.. ఇబ్రహీం తకహాషీ, బెంజమిన్ ఇతో-దేవిస్ చెరో వికెట్ తీసుకున్నారు.

క్రికెట్‌తోనే భారత్‌కు తొలి స్వర్ణం.. ఫైనల్‌లో శ్రీలంకపై ఘన విజయం

లక్ష్య ఛేదనలో జపాన్ గట్టిపోటీ ఇచ్చింది. అయితే, నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు మూడు వికెట్ల నష్టానికి 30 పరుగులకే పరిమితమైంది. జపాన్ బ్యాటర్లలో కెండెల్ కడోవాకి-ఫ్లెమింగ్ (12), జెంజమిన్ ఇతో దేవిస్ (9) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు తీశాడు. ఓపెనర్ లచ్లాన్ యమమోటో లేక్ రనౌట్ అయ్యాడు.

**మరికొన్ని విశేషాలు**

అంతర్జాతీయ టీ20ల్లో భారత్‌కు ఇది 200వ విజయం. 2006లో దక్షిణాఫ్రికాపై తొలి విజయాన్ని నమోదు చేసిన టీమ్ఇండియా.. 2017లో శ్రీలంకపై 50వ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. వెస్టిండీస్‌పై 100వ (2022), ఆస్ట్రేలియాపై 150వ (2024) విజయాన్ని నమోదు చేసింది.

అత్యంత తక్కువ మార్జిన్‌తో టీమ్ఇండియా గెలిచిన మ్యాచుల్లో ఇది ఒకటి. దక్షిణాఫ్రికా (2012), బంగ్లాదేశ్ (2016) జట్లపై ఒక పరుగు తేడాతో నెగ్గిన భారత్.. శ్రీలంకపైనా ఓసారి (2023) రెండు పరుగులు తేడాతో విజయం సాధించింది.

ఐసీసీ శాశ్వత సభ్య దేశాల్లో భారత్ ఇప్పటివరకు 20 దేశాలపై ఆడిన తొలి మ్యాచ్‌ల్లో 17 సార్లు గెలుపొందింది. న్యూజిలాండ్, వెస్టిండీస్‌పై ఓడిపోగా.. స్కాట్లాండ్‌తో ఆడిన మ్యాచ్‌లో ఫలితం తేలలేదు.

**అభిషేక్ ఖాతాలో చెత్త రికార్డ్..**

ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తాను ఎదుర్కొన్న తొలి బంతికే ఔటై గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. దీంతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పొట్టి ఫార్మాట్‌లో ఎక్కువసార్లు గోల్డెన్ డక్ అయిన భారత ఓపెనర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20ల్లో 4 సార్లు ఇలా ఔటవ్వగా.. అభిషేక్ ఐదు సార్లు గోల్డెన్ డక్‌గా పెవిలియన్‌కు చేరాడు.

ఇక, ఒక క్యాలెండర్ ఏడాదిలో టీ20ల్లో అత్యంత ఎక్కువసార్లు డకౌట్ అయిన బ్యాటర్‌గానూ అభిషేక్ శర్మ మరో చెత్త రికార్డును తన పేరిట రాసుకున్నాడు. ఈ ఏడాది అతడు 10 సార్లు ఇలా ఔట్ అయ్యాడు. ఈ జాబితాలో 9 డకౌట్లతో రషీద్ ఖాన్ (2019), షాదాబ్ ఖాన్ (2024) తర్వాతి స్థానాల్లో

# రెజ్లర్‌గా మొదలై..



క్రీడావిభాగం: ఆసియా క్రీడల్లో రెండు రజతాలు (వ్యక్తిగత, టీమ్) సాధించిన షూటర్ హిమాంశు థిల్లాన్‌ది ఆసక్తికర నేపథ్యం. ఈ హరియాణా కుర్రాడు మొదట గన్ పట్టుకోలేదు. రెజ్లింగ్‌లోకి వెళ్లాడు. అతడి పెద నాన్న మల్ల యోధుడు కావడమే ఇందుకు కారణం. హిమాంశు తండ్రి షంషేర్ కూడా తన తనయుడు రెజ్లర్ కావాలనుకున్నాడు. అందుకు తగ్గట్టే అతడిని కుస్తీలో ప్రోత్సహించాడు. కానీ ఆ ఆటలో హిమాంశు ఎక్కువ కాలం కొనసాగలేదు. గాయాలు కావడంతో అతడికి భయం వేసింది. ఈ ఆట చాలా కష్టంగా అనిపించడంతో వదిలేశాడు. షూటింగ్‌లోకి మాత్రం అనుకోకుండా వచ్చాడు. అతడు చదువుకునే కుంద్రిలోని గురుకుల్ పాఠశాలలో షూటింగ్ రేంజ్ ఉండేది. సరదాగా స్నేహితులతో కలిసి ప్రాక్టీస్ చేసేవాడు. షూటింగ్‌లో అతడి కచ్చితత్వం చూసిన కోచ్ కుల్‌దీప్ నెహ్రా.. హిమాంశును ప్రోత్సహించాడు. అయితే గన్ కొనాలంటే ఎంతో ఖర్చు. దాదాపు రూ.3 లక్షలు అవుతుంది. అయితే హిమాంశు నైపుణ్యం గురించి తెలుసుకున్న అతడి నాన్న షంషేర్ అప్పు తెచ్చి గన్ కొన్నాడు. ప్రాక్టీస్ కోసం అతడిని కర్నాల్ నుంచి కైతాల్‌కు మార్చాడు. తర్వాత ఎంపీ నవీన్ జిందాల్ ఆర్థికంగా ఆదుకోవడం, ఆపై ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్‌లో అవకాశం రావడంతో హిమాంశుకు ఆర్థిక ఇబ్బందులు తప్పాయి. తొలిసారి ఆసియా క్రీడల్లో పాల్గొంటున్నా.. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో ఒత్తిడి లేకుండా ఆఖరిదాకా పోరాడాడు 20 ఏళ్ల హిమాంశు. ఆఖర్లో పుంజుకుని కాంస్యం నుంచి రజత స్థానానికి రాగలిగాడు. టీమ్ విభాగంలో జట్టు రజతం గెలవడంలోనూ తన వంతు పాత్ర పోషించాడు.

**అంచనాలు లేకుండా...:** పార్థ్‌మానె కూడా ఎలాంటి అంచనాలు లేకుండా.. తొలిసారి ఆసియా క్రీడల్లో బరిలో దిగి పతకం సాధించాడు. 10 మీటర్ల ఎయిర్‌రైఫిల్‌లో టీమ్ రజతం గెలవడంలో కీలకమయ్యాడు. మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన 18 ఏళ్ల పార్థ్.. అంతర్జాతీయ స్థాయిలో గెలిచిన తొలి పెద్ద పతకం ఇదే. పార్థ్ తండ్రి పోలీస్. 2021లో అతడికి సోలాపూర్ నుంచి ముంబయికి బదిలీ అయింది. అక్కడే మాజీ ఒలింపియన్ సుమ షిరూర్ షూటింగ్ అకాడమీలో పార్థ్‌ను చేర్పించాడు. అక్కడే రాటుదేలిన పార్థ్.. 2024లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అయ్యాడు. ఈ ఏడాది మేలో సీనియర్ విభాగంలో



ఆసియా గేమ్స్.. స్మృతి

మంధాన సరికొత్త చరిత్ర

ఆసియా క్రీడల్లో బంగారు పతకానికి ఇన్నింగ్స్ దూరంలో ఉంది భారత మహిళల క్రికెట్ జట్టు. మంగళవారం శ్రీలంకతో జరుగుతోన్న ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా.. ప్రత్యర్థికి 217 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓపెనర్ స్మృతి మంధాన (79) దూకుడుగా ఆడి అర్ధశతకంతో ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే ఆమె సరికొత్త చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో 11వేల పరుగులు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు నమోదు చేసింది.

ఈ మ్యాచ్‌కు ముందు 11వేల మైలురాయికి కేవలం 13 పరుగుల దూరంలో ఉన్న స్మృతి.. ఫైనల్‌లో తాను ఎదుర్కొన్న మొదటి 10 బంతుల్లోనే ఈ రికార్డును అధిగమించింది. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన స్మృతి.. ఇప్పటివరకు 9 టెస్టులు ఆడి 788 పరుగులు చేసింది. 120 వన్డేల్లో 5,411 పరుగులు, 179 టీ20ల్లో 4867 పరుగులు సాధించింది.ఆసియా క్రీడలు.. 13 ఏళ్లకే స్విమ్మింగ్‌లో రెండు స్వర్ణాలు

ఇక, ఇదే మ్యాచ్‌లో మరికొన్ని రికార్డులు నమోదయ్యాయి. అవేంటంటే..

ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక టీ20 పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధాన ప్రపంచ రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఆమె ఖాతాలో 863లి పరుగులు ఉన్నాయి. ఇప్పటివరకు ఈ రికార్డు దక్షిణాఫ్రికా మహిళా క్రికెటర్ లారా వాల్వార్డ్‌ట్ పేరు మీద ఉండగా.. స్మృతి దాన్ని అధిగమించింది.ఇక, అంతర్జాతీయ మహిళల టీ20 క్రికెట్‌లో అత్యధిక భాగస్వామ్య పరుగులు చేసిన జోడీగా స్మృతి మంధాన- షఫాలీ వర్మ ప్రపంచ రికార్డు సాధించారు. ఇప్పటివరకూ ఈ జోడీ 4వేలకు పైగా పరుగుల భాగస్వామ్యం అందించింది.



# ఆసియా గేమ్స్.. స్మృతి మంధాన సరికొత్త చరిత్ర

## అవెంజర్స్ మరోసారి థియేటర్లలోకి - 'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' చూడాల్సిన 5 కారణాలు



మార్వెల్ అభిమానులకు మరోసారి పండగ రాబోతోంది. 2019లో విడుదలైన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. థియేటర్లలో హౌస్‌ఫుల్ షోలు, అర్ధరాత్రి ప్రదర్శనలు, అభిమానులు తమకు ఇష్టమైన సూపర్‌హీరోల వేషధారణలో థియేటర్లకు రావడం వంటి ఎన్నో ప్రత్యేక అనుభవాలను ఈ సినిమా అందించింది.

ఇప్పుడు ఏడేళ్ల తర్వాత 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' మరోసారి 'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' పేరుతో థియేటర్లలోకి వస్తోంది. అలాగే త్వరలో 'అవెంజర్స్: డూమ్స్‌డే' రాబోతున్న నేపథ్యంలో ఎండ్‌గేమ్‌ను మరోసారి పెద్ద తెరపై చూడటానికి మరింత ఆసక్తి నెలకొంది.

1. మార్వెల్‌లో అతిపెద్ద ఈవెంట్‌ను మరోసారి ఆస్వాదించవచ్చు 22 సినిమాల్లో కొనసాగిన కథలు, పాత్రలను ఒకే సినిమాలో కలిపిన ఘనత 'అవెంజర్స్: ఎండ్‌గేమ్'కు ఉంది. ఈ సినిమాను మరోసారి పెద్ద తెరపై చూడటం ద్వారా ఆ భారీ అనుభూతిని మళ్లీ ఆస్వాదించవచ్చు.

**2. కెప్టెన్ అమెరికా ఐకానిక్ సీన్**

'ఎండ్‌గేమ్'లో కెప్టెన్ అమెరికా, థానోస్‌తో పోరాడే సన్నివేశం అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోయే సీన్‌గా నిలిచింది. అవెంజర్స్ హీరోలు ఒక్కొక్కరుగా రావడం, ఆ సన్నివేశం ప్రేక్షకుల్లో కలిగించిన ఉత్సాహం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

3. బ్లాక్ విడోకు నివాళి నటాషా రోమానోఫ్ (బ్లాక్ విడో) త్యాగం 'ఎండ్‌గేమ్'లో అత్యంత భావోద్వేగభరితమైన ఘట్టాల్లో ఒకటి. అవెంజర్స్ కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆమె, అందరినీ తిరిగి తీసుకురావడానికి తన ప్రాణాలను త్యాగం చేస్తుంది. 'ఎంకోర్' ద్వారా అభిమానులు మరోసారి బ్లాక్ విడోను గుర్తు చేసుకోవచ్చు.

4. ఐరన్ మ్యాన్‌ను మరోసారి తెరపై చూసే అవకాశం


'ఎండ్‌గేమ్'లో టోనీ స్టార్క్ (ఐరన్ మ్యాన్)కు వీడ్కోలు అభిమానులను ఎంతో భావోద్వేగానికి గురిచేసింది. ఐరన్ మ్యాన్‌గా రాబర్ట్ డౌనీ జూనియర్‌కు ఇదొక కీలకమైన ముగింపు. ఇప్పుడు ఆయన మళ్లీ వీజఖలో డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించనున్న నేపథ్యంలో, ఎండ్‌గేమ్‌ను మరోసారి చూడటం అభిమానులకు మరింత ప్రత్యేక అనుభూతిని కలిగించనుంది.

5. 'అవెంజర్స్: డూమ్స్‌డే'పై ప్రత్యేక ఆసక్తి

'ఎండ్‌గేమ్: ఎంకోర్'లో మరో ముఖ్యమైన ఆకర్షణ 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు సంబంధించిన ప్రత్యేక ప్రివ్యూ. మార్వెల్ యూనివర్స్‌లోని విభిన్న ప్రాంతాలకు చెందిన హీరోలను కలుపుతూ కొత్త కథను తీసుకురాబోతున్న నేపథ్యంలో, ఈ ఎంకోర్ ప్రదర్శన తదుపరి అవెంజర్స్ కథపై ఆసక్తిని పెంచనుంది.

'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' సెప్టెంబర్ 25న భారత్‌లో విడుదల కానుంది. ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' రీ-రిలీజ్ కాగా, రాబోయే 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు వేదికగా నిలవనుంది.కావాలంటే దీన్ని ఇంకా చిన్నగా, సినిమా వెబ్‌సైట్‌లో ప్రచురించే న్యూస్ ఆర్టికల్ స్టైల్‌లో కూడా మార్చగలను

## విజయ్ దేవరకొండ భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి" నుంచి 'ఏందయ్య సామీ..' ఫుల్ లిరికల్ సాంగ్ రిలీజ్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి 'ఏందయ్య సామీ..' ఫుల్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ..ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు.

"రణబాలి"లో విజయ్, రశ్మిక పెళ్లి వేడుక సందర్భంగా 'ఏందయ్య సామీ..' పాట చిత్రీకరించారు. 19వ శతాబ్దంలో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో 'ఏందయ్య సామీ..' పాటలో అందంగా రూపొందించారు. ఈ పాటను అజయ్ అతుల్ మెలొడియస్ గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, అజయ్ గోగవలే మధురంగా పాడారు. 'ఏందయ్య సామీ..' పాట ఎలా ఉందో చూస్తే - 'ఏందయ్యా సామీ ఇట్ట గాస్తాందీ వెన్నెల, ఊపేస్తా ఉంది సిత్తరాలా ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరు, మారే ఝాముకి మందుపెట్టిందెవ్వరు, మాయదారి మనస్సాగక జాగరమన్నరా...' అంటూ మళ్లీ మళ్లీ వినాలనిపించేలా సాగుతుందీ పాట.

19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ లో ఆసక్తి కలిగిస్తోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్ మూవీపై అంచనాలు మరింతగా పెంచేసింది.

నటీనటులు - విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు

టెక్నికల్ టీమ్

బ్యానర్ - మైత్రీ మూవీ మేకర్స్

సమర్పణ - గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్

ప్రొడ్యూసర్స్ - నవీన్ యెర్నేని, రవిశంకర్

స్టోరీ, డైరెక్షన్ - రాహుల్ సంకృత్యన్

కో ప్రొడ్యూసర్స్- అనురాగ్ పర్వతనేని, శివ్ చనన

సీఈవో - చెర్రి

మ్యూజిక్ - అజయ్ - అతుల్

డీవోపీ - నీరవ్ షా, జిష్ణు భట్టాజిష్ణు భట్టాచర్జీ

రైటర్ - ప్రమోద్ తమ్మినేని

ప్రొడక్షన్ డిజైనర్ - శివం రావు నాగసాని

ఎడిటర్ - కార్తీక శ్రీనివాస్ ఆర్

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - ఆర్ చంద్రశేఖర్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - చెంబోలు సాయి ఆదిత్య

కొరియోగ్రఫీ - కృతి మహేశ్

కాస్ట్యూమ్ డిజైనర్ - అర్చన రావు

ఆర్ట్ డైరెక్టర్ - విఠల్ కోసనం

వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ - సునీల్ రాజు చింత

యాక్షన్ కొరియోగ్రాఫర్స్ - యెన్నిక్ బెన్, ఆండీ లాంగ్ గ్యుయెన్, రాబిన్ సుబ్బు

## మనతో ఎంటర్టైన్మెంట్స్ సంస్థ నవంబర్ 28న నిర్వహించనున్న 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ - ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' ఈవెంట్ పోస్టర్ లాంచ్ చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



సినీ ఇండస్ట్రీ అంతా కదిలి వచ్చి నవంబర్ 28న నా కాన్సర్ట్‌ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను - 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ - ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు కోటి

సంగీత దర్శకుడు కోటి సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ యాభై ఏళ్లలో ఎన్నెన్నో బ్లాక్ బస్టర్, క్లాసికల్ పాటల్ని అందించారు. 80, 90వ దశకంలో రాజ్ కోటి ద్వయానికి ఏర్పడిన క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక కోటి సంగీత సారథ్యంలో వచ్చిన ఎన్నో చిత్రాలు బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఈ యాభై ఏళ్ల సినీ జర్నీని పురస్కరించుకుని మనతో ఎంటర్టైన్మెంట్స్ సంస్థ 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ - ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' ఈవెంట్‌ను నవంబర్ 28న నిర్వహించబోతోంది. ఈ కాన్సర్ట్ ను ఎస్ఎంఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్, ఎన్ ఎస్ ఆర్ డెవలపర్స్, నవీన్ గోల్డ్ అండ్ బ్రదర్స్, జీ ఎన్ ఆర్ మయూక ఇన్ ఫ్రా, కాంచీపురం లక్ష్మీ వారాహి సిల్క్స్ గ్రాండ్ గా స్పాన్సర్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం గురించి సంబంధించిన ప్రకటన చేసేందుకు సోమవారం నాడు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్ 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ - ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' ఈవెంట్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. అనంతరం..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ .. 'నా చిన్నతనంలో కోటి గారి పాటలెన్నో విన్నాను. ఈ రోజు ఇలా ఆయన్ను ఇక్కడ కలవడం ఆనందంగా ఉంది. ఈ యాభై ఏళ్లలో టెక్నాలజీ ఎంతో మారింది. ఒకప్పుడు గ్రామఫోన్‌లో ఆయన పాటలు వినేవాడ్ని. ఆయన మ్యూజిక్, పాటల వల్లే చాలా సినిమాలు విజయవంతమయ్యాయి. మా తరానికి కోటి గారి గురించి చాలా తెలుసు. కానీ ప్రస్తుతం ఉన్న జెన్ జీ ఆడియెన్స్‌కి ఈ ఈవెంట్‌తో కోటి గారు అంటే ఏంటో తెలుస్తుంది. నవంబర్‌లో జరిగే ఈ కార్యక్రమానికి నేను కూడా వస్తాను. నేను తీస్తున్న చిత్రాలకు కూడా కోటి గారే సంగీతాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ భూమ్మీద గాలి ఉన్నంత వరకు కోటి గారి పాటలు నిలిచి ఉంటాయి' అని అన్నారు.

సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ .. 'ఈ రోజు ఇక్కడకు రావడంతోనే మా అమ్మానాన్నలు గుర్తుకు వచ్చారు. నా తండ్రి సాలూరి రాజేశ్వర్ గారికి చెడ్డ పేరు తీసుకు రాకూడదు అని ప్రతీక్షణం ఆలోచిస్తూ పని చేస్తూ వచ్చాను. నేను ప్రతీ సినిమాని, ప్రతీ పాటను మొదటి అవకాశంగానే భావించి కష్టపడి పని చేశాను. తరతరాలు గుర్తుండిపోవాలనే ప్రతీ పాటకు పని చేశాను. రాజ్ కోటిగా ఎన్నో అద్భుతమైన పాటల్ని చేశాం. ఆ తర్వాత కోటిగా నా ప్రయాణంలో గొప్ప గొప్ప పాటల్ని ఇచ్చాను. సంగీత ప్రియుల హృదయాల్లో కోటి పాటలు ఎప్పుడూ నిలిచి ఉంటాయి. ఇప్పుడు అలాంటి పాటల్ని ఎవ్వరూ క్రియేట్ చేయలేరు అని ఛాలెంజ్ చేయగలను. బీట్స్ గురించి రాజ్, నేను ఎంతో స్టడీ చేశాం. మా పాటలకు చిరంజీవి గారి బ్రేక్ డ్యాన్స్ కూడా తోడవ్వడంతో ఇప్పటికీ ప్రజాదరణ దక్కుతోంది. నవంబర్‌లో జరిగే ఈ కాన్సర్ట్‌లో అందరి హృదయాలకు దగ్గరైన పాటల్ని పాడతాం. 1984 నుంచి 1994 వరకు రాజ్ కోటి ద్వయం అందరినీ ఉర్రూతలూగించింది. ఆ తర్వాత నా ఒంటరి ప్రయాణంలో చేసిన ప్రతీ పాట హిట్ అయింది. ప్రతీ పాటను ఆడియెన్స్ ఆదరించి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టారు. నేను ఎప్పుడూ అడ్వాన్స్‌గానే ఆలోచిస్తూ ఉండేవాడిని. నా దగ్గర పని చేసిన రెహమాన్, దేవీ శ్రీ ప్రసాద్, తమన్, హారిస్ జయరాజ్ ఇప్పుడు గొప్ప స్థాయిలో ఉండటం ఆనందంగా అనిపిస్తుంది. ఒక్కో పాటకు ఒక్కో బీట్ ఇవ్వడం నా అదృష్టం. ఇదంతా ఆ దేవుడు, నా తల్లిదండ్రుల ఆశీర్వాదం వల్లే జరిగింది. నా కోసం ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. నేను చిరంజీవి గారు, బాలకృష్ణ గారు, వెంకటేష్ గారు, నాగార్జున గారు ఇలా అందరి హీరోలతోనూ పని చేశాను. సినీ ఇండస్ట్రీ అంతా కదిలి వచ్చి నా ఈ కాన్సర్ట్‌ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

మంజుల రావు జూపల్లి మాట్లాడుతూ .. 'ఎన్ని కోట్లు సంపాదించినా కూడా మేం కొన్ని కాలాల పాటే అందరికీ గుర్తుంటాం. కానీ కోటి గారి లాంటి వారు మాత్రం తరతరాలకు గుర్తుండిపోతారు. 'మనతో' టీం నుంచి కొందరు నా దగ్గరకు వచ్చారు. ఈ ఈవెంట్ గురించి చెప్పారు. కోటి గారు అని చెప్పడంతో ఈవెంట్‌కి వస్తానని వెంటనే చెప్పేశాను. కోటి గారు ప్రతీ హీరో సినిమాకి పని చేశారు. ఇప్పటి తరానికి ఇది సాధ్యం అవుతుందా?.. ఆయన పాటలు గొంతు నుంచి కాకుండా నాభి నుంచి వస్తాయి. ఇలాంటి కార్యక్రమాలకు నా వంతు సాయం చేసే అవకాశం దొరకడం నా అదృష్టం' అని అన్నారు.

మనతో ఎంటర్టైన్మెంట్స్ శోభన్ మాట్లాడుతూ .. 'కోటి గారి సంగీతంతో పాటు మనం పెరుగుతూ వచ్చాం. ఆయన బీట్.. మన హార్ట్ బీట్. ఐదు దశాబ్దాలుగా ఆయన సంగీతాన్ని ఆస్వాధిస్తూనే వస్తున్నాం. ఆడియో క్యాసెట్ నుంచి ఏఐ ఇంటెలిజెన్స్ వరకు ఉన్న ఏకైకా గొప్ప సంగీత దర్శకుడు కోటి గారు. ఈ రోజు ఇలా కోటి గారి కాన్సర్ట్ గురించి ప్రకటిస్తుండటం ఆనందంగా ఉంది'అని అన్నారు.

## 'ఆదర్శ కుటుంబం --ఞాఖ47' విడుదల తేదీ వాయిదా.. అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్!



విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల ఎంటర్‌టైనర్ మరో వారం ఆలస్యంగా ప్రేక్షకుల ముందుకు

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న భారీ వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం --ఞాఖ47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

ప్రేక్షకులకు సంపూర్ణ వినోదానుభూతిని అందించాలనే ఉద్దేశంతో చిత్ర విడుదలను వారం రోజుల పాటు వాయిదా వేయాలని చిత్ర బృందం నిర్ణయించింది.

ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో వెంకటేష్ పాత్రను పరిచయం చేస్తూ.. హాస్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలతో టీజర్ ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.

త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు.

వినోదం, కుటుంబ భావోద్వేగాల సమ్మేళనంగా తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం -- ఞాఖ47' అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ప్రేక్షకులతో కలిసి ప్రీమియర్ షో చూస్తా.. అనుమతివ్వండి: సీఎంకు నాని విజ్ఞప్తి



హైదరాబాద్: ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఓ థియేటర్‌లో తన సినిమా 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షో చూసేందుకు అనుమతి ఇవ్వాలని నటుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రముఖ కథానాయకుడ నాని (ఛీఱఅఱ) 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని థియేటర్లలో సినిమా చూడటం ఎంతో ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నారు. "ప్రేక్షకుల కోసం తీసిన సినిమాను వారితో కలిసి ఆస్వాదించాలనేది నా కోరిక. ప్రేక్షకుల స్పందనను ప్రత్యక్షంగా చూడటం నటుడిగా నాకు తృప్తి నిస్తుంది. ప్రభుత్వం సూచించిన అన్ని నిబంధనలు, భద్రతా చర్యలను పాటిస్తాం. నా అభ్యర్థనను పరిశీలించగలరు" అని నాని ఆ పోస్ట్‌లో కోరారు.

నాని (ఛీఱఅఱ) కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. (ఁష్ట్రవ ూఞుతీఞుఎఱంవ) చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబరు 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలంగాణలో టికెట్ ధలను పెంచుకునేందుకు చిత్ర బృందానికి అనుమతి లభించగా, ఏపీ ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబరు 23న స్పెషల్ ప్రీమియర్ వేసేందుకు కూడా ఓకే చెప్పింది.

# జ్వరం శత్రువు కాదు!



ఆశ్చర్యంగా అనిపించినా జ్వరం శత్రువు కాదు. మనల్ని కాపాడే, ఆపదల గురించి అప్రమత్తం చేసే మిత్రుడే! మనం జ్వరాన్ని ఒక జబ్బుగా భావిస్తుంటాం గానీ నిజానికిది ఓ లక్షణం మాత్రమే. శరీరం లోపలేదో జబ్బుతో పోరాడుతోందనటానికి ఒక సంకేతమే. ఇన్‌ఫెక్షన్లు, క్యాన్సర్లు, స్వీయరోగనిరోధక జబ్బులు.. ఇలా రకరకాల సమస్యల్లో జ్వరం రావచ్చు. కారణాన్ని గుర్తించమని ఇది తరచూ హెచ్చరిస్తూనే ఉంటుంది. దీన్ని ఎప్పుడు తేలికగా తీసుకోవాలో, ఎప్పుడు అత్యవసర చికిత్స అవసరమో తెలుసుకోవటంలోనే ఉంది అసలైన విజ్ఞత.

జ్వరం అంటే? శరీర ఉష్ణోగ్రత నార్మల్ కన్నా పెరగటం. నార్మల్ శరీర ఉష్ణోగ్రత అనేది అందరిలో ఒకేలా ఉండాలని లేదు. కొందరిలో ఎక్కువ, తక్కువ ఉండొచ్చు. కానీ సాధారణంగా సుమారు 98.6 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రతను నార్మల్‌గా భావిస్తుంటారు. రక్తం వేడిగా ఉండే మనలాంటి జీవుల్లో శరీర ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది. బయటి ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా ఒకేలా కొనసాగుతుంది. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు చెమట పోయటం ద్వారా చల్లబడుతుంది. చల్లగా ఉన్నప్పుడు చెమట పట్టకుండా చూడటం ద్వారా వెచ్చగా ఉంటుంది. ఈ ప్రక్రియను మన మెదడులోని హైపోథలమస్ నిరంతరం నియంత్రిస్తుంటుంది. జ్వరం రావటం లోనూ దీని పాత్రే కీలకం. చాలా జ్వరాలకు ఇన్‌ఫెక్షన్లే కారణం. వీటికి దారితీసే బ్యాక్టీరియా, వైరస్ వంటి వ్యాధి కారకాలు ఒంట్లోకి ప్రవేశించినప్పుడు రోగనిరోధక వ్యవస్థ వాటిని గుర్తించి, మెదడుకు సంకేతాలు పంపిస్తుంది. దీంతో మెదడు శరీర ఉష్ణోగ్రత పెంచాలంటూ హైపోథలమస్‌ను పురమాయిస్తుంది. అప్పుడది శరీర ఉష్ణోగ్రత లక్ష్యాన్ని పెంచుతుంది. దీన్ని చేరుకోవటానికి చర్మం సమీపంలోని రక్తనాళాలు సంకోచించి, ఒంట్లోంచి వేడి బయటకు పోవటం ఆగుతుంది. అలాగే కండరాలు వేగంగా సంకోచించటం వల్ల ఉష్ణోగ్రత పెరిగి, పైస్థాయికి చేరుతుంది. దీని మూలంగానే వణుకు పుడుతుంటుంది. ఇదంతా వ్యాధి కారకాల పనిపట్టే ప్రక్రియలో భాగమే. అంటే జ్వరం శత్రువు కాదు. కాస్త ఇబ్బంది పెట్టినా మనల్ని కాపాడటానికి తోడ్పడే మిత్రుడన్నమాట.

అత్యవసర చికిత్స ఎప్పుడు?

మూడు నెలల కన్నా తక్కువ వయసు పిల్లలకు జ్వరం వస్తే తాత్సారం చేయరాదు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఇతర పిల్లల్లోనైతే మామూలుగా పాలు తాగుతూ, ఆహారం తీసుకుంటూ, ఆడుకుంటూ, తిరుగుతున్నట్టయితే ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఒకవేళ చికాకు, అసౌకర్యానికి గురవుతుంటే డాక్టర్ సలహా మేరకు పారాసిటమాల్ మందు ఇవ్వచ్చు. బ్యాక్టీరియా, వైరస్‌లు ఉద్ధృతంగా ఉన్న తొలిదశలో దీంతో వెంటనే ఉష్ణోగ్రత పూర్తిగా నార్మల్‌కు రాకపోవచ్చు. అయినా హాయిగా ఉండటానికి తోడ్పడతాయి. అయితే..

మందు వేసినా ఉపశమనం కలగకపోయినా
నీటిశాతం తగ్గిన లక్షణాలు కనిపించినా.. అంటే 8 నుంచి 10 గంటల పాటు మూత్రం పోయకపోయినా, ఏడ్చినప్పుడు కన్నీళ్లు రాకపోయినా, నోరు ఎండిపోయినా, ద్రవాలు తీసుకోవటానికి నిరాకరించినా
మెడ బిగువుగా అయినా లేదా తలనొప్పి వస్తున్నా
ఎప్పుడూ మగతగా ఉంటున్నా
శ్వాస తీసుకోవటానికి ఇబ్బంది పడుతున్నా
చర్మం మీద దద్దు కనిపించినా
కీళ్ల వాపు, నొప్పి ఉన్నా
ఐదు రోజులైనా జ్వరం తగ్గకపోయినా
అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందే.

పెద్దవారిలోనైతే..
శ్వాస సరిగా తీసుకోలేకపోవటం
ఛాతీ నొప్పి
తీవ్రమైన తలనొప్పి, మెడ బిగుసుకోవటం
తికమక పడటం
కడుపు నొప్పి
తరచూ వాంతులు
నోరు ఎండిపోవటం, మూత్రం ముదురు రంగులోకి మారటం, ద్రవాలు తీసుకోలేకపోవటం
చర్మం మీద దద్దు
ద్రవాలు మింగలేకపోవటం
మూత్రం పోస్తున్నప్పుడు నొప్పి
వీపులో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే సత్వరం ఆసుపత్రికి వెళ్లాలి.

టైఫాయిడ్ కాకపోవచ్చు

మనదగ్గర జ్వరం అనగానే టైఫాయిడ్ అనే అనుకుంటారు. అందుకే చాలాచోట్ల ముందుగా వైడాల్ పరీక్ష చేస్తుంటారు. కాకపోతే ఇది చాలామందిలో ఫాల్స్ పాజిటివ్.. అంటే జబ్బు లేకపోయినా ఉన్నట్టుగా కనిపిస్తుంటుంది. దీంతో టైఫాయిడ్ లేకపోయినా డాక్టర్లు మందులు ఇస్తుంటారు. దీంతో యాంటీబయాటిక్ నిరోధకత, ఇతర దుష్ప్రభావాలు తలెత్తుతాయి.

మేలు ఇలా..

బ్యాక్టీరియా, వైరస్ వంటి వ్యాధి కారకాలు నార్మల్ ఉష్ణోగ్రతను బాగా తట్టుకుంటాయి. అదే జ్వరంలోనైతే వీటి మనుగడ కష్టమవుతుంది. అవి చనిపోవటం మొదలవుతుంది లేదా వృద్ధి చెందటం నెమ్మదిస్తుంది. అధిక ఉష్ణోగ్రతలో మన రోగనిరోధక వ్యవస్థ మరింత వేగంగానూ పనిచేస్తుంది. మ్యాక్రోఫేజెస్, తెల్ల రక్తకణాలు, లింఫోసైట్ల వంటి 'సైనిక' కణాలు ఉత్పత్తయ్యేలా, అవి ఇన్‌ఫెక్షన్ ఉన్న చోటుకు త్వరగా వెళ్లేలా పురమాయిస్తుంది. యాంటీబాడీలను ఉత్పత్తి చేసే టి కణాలు ఎక్కువగా వృద్ధి చెందేలా చేస్తుంది. అందువల్ల ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ఉష్ణోగ్రత పెరిగిన వెంటనే జ్వరాన్ని తగ్గించే మందులు వేసుకుంటే ఈ రక్షణ ప్రక్రియ నెమ్మదిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్ వేగంగా పెరుగుతాయి. అవి రోగనిరోధక వ్యవస్థను తట్టుకునేలా మారతాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లు ఎక్కువ కాలం కొనసాగుతాయి. అలాగని జ్వరాన్ని అసలే తగ్గించకూడదని కాదు. ఇన్‌ఫెక్షన్ కారకాన్ని గుర్తించి, తగు చికిత్స చేయటం ముఖ్యమన్నమాట. ఒక్క జ్వరం తగ్గే మందులు మాత్రమే వాడితే అప్పటికి ఉపశమనం కలగొచ్చు గానీ దీనికి మూలమైన ఇన్‌ఫెక్షన్ అలాగే ఉంటుంది.


మూడు రకాలు

కొందరు ఒళ్లు కాస్త వెచ్చగా, నోరు చేదుగా అనిపించగానే లోజ్వరం ఉందని భావిస్తుంటారు. జ్వరం లేకపోయినా ఉందనుకుంటుంటారు. థర్మామీటరుతో చూసుకుంటేనే అసలు విషయం తెలుస్తుంది. చంకలో థర్మామీటర్ కొలత 99 ఫారన్‌హీట్ డిగ్రీలు, అంతకన్నా ఎక్కువ.. నోట్లో, మలద్వారంలో, చెవిలో కొలత 100.4, అంతకన్నా ఎక్కువుంటే జ్వరంగా భావించాలి. ఉష్ణోగ్రత తీరును బట్టి దీన్ని మూడు రకాలుగా చెప్పుకోవచ్చు.

మామూలు: 102 డిగ్రీల ఫారన్ హీట్ కన్నా తక్కువ
ఒక మాదిరి: 102 నుంచి 104
తీవ్రం: 104 డిగ్రీలు మించితే

ఇవీ లక్షణాలు

ఒళ్లు వేడిగా ఉండటం
శ్వాస వేగంగా తీసుకోవటం
వణుకు
నాడి వేగం పెరగటం
ఒళ్లు నొప్పులు
తిండి సరిగా తినకపోవటం (ముఖ్యంగా పిల్లల్లో)



# ముక్కు సమస్యలతో గురక

మొదట్లో గురక మామూలు సమస్యగానే, ఏమీ హాని చేయదనే అనిపిస్తుంది. రాన్రానూ నిద్ర అస్తవ్యస్తం కావటం, పక్కన పడుకునేవారికి ఇబ్బంది కలిగించటం వంటి వాటికి దారితీస్తుంది. నిద్ర పోతున్నప్పుడు కాసేపు శ్వాస ఆగిపోవటం (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా) వంటి తీవ్ర జబ్బులకూ ఇది సంకేతం కావొచ్చు. చాలామంది గురకకు గొంతే కారణమని అనుకుంటుంటారు. కానీ అసలు సమస్య తరచూ ముక్కు నుంచే మొదలవుతుండటం గమనార్హం. ఇంతకీ ముక్కు సమస్యలు గురకకు ఎలా దారితీస్తాయి?

శ్వాస ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్లే గాలి ప్రవాహానికి ముక్కే సింహద్వారం. ఇది గాలిని వడగడుతుంది. దానికి తేమను జోడిస్తుంది. నిద్ర పోతున్నప్పుడు సాఫీగా శ్వాస తీసుకోవటానికి తోడ్పడుతుంది. ఇంతటి కీలకమైన నాసికా మార్గంలో అడ్డంకులు ఏర్పడితే? బలవంతంగా నోటితోనే శ్వాస తీసుకోవాల్సి వస్తుంది. ఇది గురకకు దారితీస్తుంది. దీనికి కారణమయ్యే కొన్ని ముక్కు సమస్యలు ఇవిగో..

దూలం వంగటం: ముక్కు దూలం పక్కకు ఒంగినా, అడ్డదిడ్డంగా సాగినా ఒక వైపు లేదా రెండు వైపుల నుంచి గాలి ప్రవాహం తగ్గుతుంది. దీంతో ముక్కు ద్వారా.. ముఖ్యంగా రాత్రిపూట శ్వాస తీసుకోవటం కష్టమవుతుంది. అప్పుడు గత్యంతరం లేక నోటితో శ్వాస తీసుకోవటం మొదలవుతుంది.

టర్బినేట్లు ఉబ్బటం: ముక్కు లోపల గాలిని వడపోయటానికి టర్బినేట్లనే చిన్న నిర్మాణాలు ఉంటాయి. అలర్జీ, ఇన్‌ఫెక్షన్ల మూలంగా ఇవి ఉబ్బినప్పుడు ముక్కు దిబ్బడకు దారితీస్తుంది.

దీర్ఘకాల సైనసైటిస్: ముక్కు పక్కలుండే గాలి గదులు (సైనస్) దీర్ఘకాలంగా వాచినట్టయితే జిగురుద్రవం ఎక్కువగా ఉత్పత్తి అయ్యి, ముక్కు దిబ్బడకు దారితీస్తుంది. ఇది శ్వాస తీరును దెబ్బతీయటమే కాదు.. లోపల ఒత్తిడినీ సృష్టిస్తుంది. నిద్ర పోతున్నప్పుడు శ్వాస తీసుకోవటం మరింత కష్టమవుతుంది.

ముక్కు అలర్జీ: ఇది ముక్కులోపలి కణజాలం ఉబ్బేలా చేస్తుంది. దీంతో తుమ్ములు, ముక్కుదిబ్బడ బాగా ఇబ్బంది పెడతాయి. మరోవైపు రోగనిరోధక ప్రతిస్పందనలో భాగంగా తలెత్తే వాపుప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉండటం వల్ల గాలి సరిగా ఆడదు. ఇది రాత్రిపూట శ్వాస సమస్యలకు కారణమవుతుంది.

కవాటం జారటం: ముక్కు లోపలి మార్గం సన్నబడే చోట ఉండే కణజాలం కవాటంలా పనిచేస్తుంటుంది. ఇది బలహీనపడి, కిందికి జారితే శ్వాస తీసుకోవటం కష్టమవుతుంది. దీంతో గాలి ప్రవాహం గణనీయంగా తగ్గుతుంది. నిశితంగా పరిశీలిస్తే తప్ప కవాటం జారిన సంగతి తెలియదు.

చిక్కు ఇలా

ఇలాంటి ముక్కు సమస్యలన్నీ నోటితో గాలి తీసుకునేలా చేసేవే. నిద్రపోతున్నప్పుడు నోటితో శ్వాస తీసుకుంటుంటే శ్వాస మార్గంలో రకరకాల మార్పులు సంభవిస్తుంటాయి.
సహజంగానే నాలుక వెనక్కి పడిపోతుంది. ముఖ్యంగా గొంతుకు అడ్డం పడుతుంది.
గాలి ప్రవహిస్తున్నకొద్దీ మృదువైన అంగిలి కంపించటం మొదలెడుతుంది.
శ్వాస మార్గం సన్నబడుతుంది, నిద్రపోతున్నప్పుడు స్థిరత్వం కోల్పోతుంది.
ఇవన్నీ గురక శబ్దం పుట్టుకొచ్చేలా చేస్తాయి. అంటే గొంతు నుంచి చప్పుడు వచ్చినప్పటికీ దానికి మూలం తరచూ ముక్కు దిబ్బడే కారణమవుతుందన్నమాట. ఇలాంటి పరిస్థితుల్లో ముక్కు సమస్యలకు చికిత్స తీసుకుంటే గురక కూడా తగ్గుతుంది.

# కణితులు లేని క్యాన్సర్లు

ఇది రక్త క్యాన్సర్ అవగాహన మాసం


క్యాన్సర్ అనగానే కణితులు గుర్తుకొస్తుంటాయి. కానీ రక్తక్యాన్సర్లు భిన్నం. వీటిల్లో కణితులేమీ ఉండవు. పైగా తొలిదశలో రోజువారీ నిస్సత్తువ, జలుబు మాదిరి లక్షణాలు ఉండటం వల్ల పోల్చుకోవటం కష్టమవుతుంది. అందుకే వీలైనంత ముందుగా గుర్తించేలా అవగాహన కలిగుండటం మంచిది.


మన రక్తంలో చాలారకాల కణాలుంటాయి. ముఖ్యంగా చెప్పుకోవాల్సినవి ఎర్ర కణాలు, తెల్ల కణాలు, ప్లేట్‌లెట్లు. వీటిల్లో వేటి నుంచైనా క్యాన్సర్లు పుట్టుకురావచ్చు. ప్రధానమైనవి ఇవీ..

1. లుకీమియా: రక్తం ఏర్పడటంలో పాలు పంచుకునే ఎముకమజ్జలో మొదలయ్యే రకం. ఇందులో అసహజ తెల్లరక్త కణాలు విపరీతంగా పుట్టుకొస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లతో పోరాడే శక్తి సన్నగిల్లుతుంది. ఆరోగ్యకరమైన ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పడిపోతుంది. లుకీమియాలో అక్యూట్/క్రానిక్ లింఫోసైటిక్, అక్యూట్/క్రానిక్ మైలాయిడ్.. ఇలా చాలారకాలు ఉన్నాయి. ఆయా రకాలను బట్టి నిస్సత్తువ, తరచూ ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, తేలికగా చర్మం కంది పోవటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.


2. లింఫోమా: ఇది రోగనిరోధక వ్యవస్థలో భాగమైన లింఫోసైట్లు అనే ఒకరకం తెల్ల రక్తకణాల్లో తలెత్తే క్యాన్సర్. ఇందులో ప్రధానంగా హాడ్జ్‌కిన్, నాన్ హాడ్జ్‌కిన్ అని రెండు రకాలున్నాయి. లింఫ్ గ్రంథులు ఉబ్బటం, విడవకుండా లేదా అకారణంగా జ్వరం, రాత్రిపూట చెమటలు, అకారణంగా బరువు తగ్గటం, అదేపనిగా నిస్సత్తువ, చర్మం దురద లేదా మార్పులు, ఆయా భాగాల్లో అకారణంగా నొప్పి పుట్టటం వంటి లక్షణాలు తలెత్తుతుంటాయి. అలాగని ఇవి కచ్చితంగా లింఫోమా సంకేతాలే అని చెప్పటానికి లేదు. ఎందుకంటే ఇలాంటి లక్షణాలు ఇతరత్రా జబ్బుల్లోనూ కనిపిస్తుంటాయి. అయితే లక్షణాలు విడవకుండా వేధిస్తుంటే మాత్రం డాక్టర్‌ను సంప్రదించి, పరీక్షించుకోవటం ముఖ్యం.

3. మైలోమా: రక్తంలోని ప్లాస్మా కణాలు ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవటానికి తోడ్పడే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంటాయి. వీటిల్లో వచ్చేదే మైలోమా. అసహజ ప్లాస్మా కణాలు ఎముకమజ్జలో పోగుపడి ఆరోగ్యకరమైన రక్తం ఉత్పత్తినీ ప్రభావితం చేస్తాయి. ఇవి ఎముకలనూ దెబ్బతీయొచ్చు. కిడ్నీల వంటి ఇతరత్రా అవయవాల మీదా ప్రభావం చూపొచ్చు. ఎముక నొప్పి.. ముఖ్యంగా వీపు లేదా పక్కటెముకల్లో నొప్పి, తరచూ ఇన్‌ఫెక్షన్లు, అదేపనిగా అలసట, తేలికగా చర్మం కందటం లేదా రక్తస్రావం, బలహీనత, ఆయాసం, తేలికగా ఎముకలు విరగటం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. అయితే చాలామందికి తొలిదశలో పెద్దగా లక్షణాలేమీ ఉండకపోవచ్చు. కొన్నిసార్లు ఇతరత్రా జబ్బుల కోసం పరీక్షలు చేసేటప్పుడూ మైలోమా బయటపడుతుంటుంది.





# రక్తంలో అల్జీమర్స్ తొలి ఆనవాళ్లు



ఆలోచన, జ్ఞాపకశక్తి, రోజువారీ పనులకు అవసరమైన సామర్థ్యాలను అల్జీమర్స్ గణనీయంగా తగ్గిస్తుంది. దీనికి త్వరగా చికిత్స చేయగలిగితే మానసికంగా చురుకుగా ఉండటానికి వీలవుతుంది. అందుకే అల్జీమర్స్‌ను తొలిదశలోనే గుర్తించటానికి శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సహకారంతో నిర్వహించిన తాజా అధ్యయనం కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. అల్జీమర్స్‌తో ముడిపడిన మెదడు మార్పులను రక్త పరీక్ష ద్వారా మధ్యవయసులోనే గుర్తించే అవకాశమున్నట్టు ఇందులో తేలింది మరి. మెదడులో టావు, అమీలాయిడ్ బీటా ప్రొటీన్లు పోగుపడటం అల్జీమర్స్‌కు దారితీస్తుంటుంది. రక్తంలో వీటి మోతాదులు ఎక్కువగా ఉన్న వృద్ధులు ఆలోచన, జ్ఞాపకశక్తి పరీక్షల్లో బాగా వెనకపడుతుంటారు. మధ్యవయసు వారిలోనూ ఇలాంటి ప్రభావాలే కనిపిస్తాయా? దీన్ని తెలుసుకోవటానికే శాస్త్రవేత్తలు ప్రయత్నించారు. సుమారు 1350 మంది నుంచి 50ల్లో, 60ల్లో రక్త నమూనాలు సేకరించి, అల్జీమర్స్ సంబంధ ప్రొటీన్ల తీరును పరిశీలించారు. అలాగే విషయగ్రహణ సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఆలోచన, జ్ఞాపకశక్తి సామర్థ్యాలను గణించారు. వీరంతా అల్జీమర్స్ లేనివారే. చాలామందికి ఐదేళ్ల తర్వాత ఇవే పరీక్షలు చేశారు. రక్తంలో టావు, అమీలాయిడ్ బీటా ప్రొటీన్ల మోతాదులు ఎక్కువగా గలవారు రాన్రానూ విషయగ్రహణ సామర్థ్య పరీక్షల్లో వెనకబడినట్టు గుర్తించారు. ఐదేళ్ల కాలంలో ఆలోచనల వేగం గణనీయంగా నెమ్మదించింది. జ్ఞాపకశక్తి బాగా తగ్గిపోయింది. రక్త పరీక్ష ద్వారా మధ్యవయసులోనే అల్జీమర్స్ జబ్బు ఆనవాళ్లను గుర్తించే అవకాశముందని ఇది తెలియజేస్తోంది. లక్షణాలు ఆరంభం కావటానికి చాలా ఏళ్ల ముందే అల్జీమర్స్ పురుడు పోసుకుంటుంది. దీన్ని ముందుగా గుర్తిస్తే మార్చుకోదగిన ముప్పు కారకాలను సరిచేసుకోవచ్చు. అవసరమైతే మరింత జాగ్రత్త పడటానికీ వీలుంటుంది. అయితే ఈ పరీక్షను ఆసుపత్రుల్లో వాడటానికి ముందు మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు భావిస్తున్నారు.

# భారత్--ఈయూ పారిశ్రామిక సహకారంపై హెచ్.డి. కుమారస్వామి చర్చలు

**ఈవీలు, బ్యాటరీలు, పారిశ్రామిక డీకార్బనైజేషన్, గ్రీన్ స్టీల్ రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం**

న్యూఢిల్లీ, త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 22: భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి మంగళవారం న్యూఢిల్లీలో యూరోపియన్ పార్లమెంట్‌కు చెందిన పరిశ్రమలు, పరిశోధన, ఇంధన వ్యవహారాల కమిటీ (××=జు) ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. భారత్--యూరోపియన్ యూనియన్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి, స్వచ్ఛ ఇంధనం, ఎలక్ట్రిక్ మొబిలిటీ, పారిశ్రామిక డీకార్బనైజేషన్ రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు.యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందంలో రాఫెలే స్టాంకనెల్లీ, ఏంజెలికా వింజిగ్, మహమ్మద్ చాహిమ్, రౌల్ డి లా హోజ్ క్వింటానో, నికోలాస్ గోంజాలెజ్ కాసారెస్, మోర్టెన్ లెక్కెగార్డ్, జ్యూరి రాటాస్, విర్జినియస్ సింకెవిసియస్ తదితర యూరోపియన్ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.వీరితో పాటు ఐటీఆర్ఈ సెక్రటేరియట్ డైరెక్టర్ ఎటియెన్ బాసోట్, అడ్మినిస్ట్రేటర్ మారియుజ్ కాప్నిక్, అసిస్టెంట్ బ్రాహిమ్ ఎబ్న్ ఐస్సా తదితర అధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు.కీలక దశలో భారత్--ఈయూ సంబంధాలు2026 జనవరిలో జరిగిన 16వ భారత్--ఈయూ సదస్సు అనంతరం భారత్--యూరోపియన్ యూనియన్ సంబంధాల్లో కీలక దశలో ఈ ప్రతినిధి బృందం పర్యటన జరుగుతోందని కుమారస్వామి పేర్కొన్నారు. ఆ సదస్సులో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఖీూూ)



చర్చలు ముగియడంతో పాటు భారత్--ఈయూ సమగ్ర వ్యూహాత్మక అజెండాను ఆమోదించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ప్రపంచ సరఫరా గొలుసుల రంగాల్లో రెండు పక్షాల మధ్య మరింత లోతైన సహకారానికి విశేష అవకాశాలు ఉన్నాయని చెప్పారు.ఈవీ రంగానికి కేంద్రం ప్రత్యేక ప్రోత్సాహంభారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్లకు సంబంధించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (గూ×), అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్స్‌కు పీఎల్ఐ పథకం, పీఎం ఈ-డ్రైవ్ వంటి కార్యక్రమాలు దేశీయ తయారీని పెంచడం, ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడం, ఈవీ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా కొనసాగుతున్నాయని తెలిపారు.స్టేషనరీ స్టోరేజ్ ఎనర్జీ సిస్టమ్స్ కోసం 10 గిగావాట్ అవర్స్ (+ఔహ్ర) అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ తయారీకి ప్రస్తుతం జరుగుతున్న అంతర్జాతీయ బిడ్డింగ్ ప్రక్రియలో యూరోపియన్ పరిశ్రమలు పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. ఈ బిడ్డింగ్‌కు 2026 అక్టోబర్ 13 వరకు అవకాశం ఉందని తెలిపారు.పారిశ్రామిక డీకార్బనైజేషన్‌పై దృష్టిభారత్ పారిశ్రామిక రంగాన్ని కార్బన్ ఉద్గారాల నుంచి దశలవారీగా దూరం చేయడం, ఇంధన మార్పును వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పేర్కొన్నారు.భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (దీఎజుూ) అభివృద్ధి చేసిన స్వదేశీ గ్యాసిఫికేషన్ సాంకేతికతను ప్రస్తావించిన ఆయన, ఉక్కు రంగాన్ని మరింత పర్యావరణహితంగా మార్చేందుకు స్క్రాప్ రీసైక్లింగ్, స్టీల్ స్లాగ్ వినియోగం, సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.క్లీన్ టెక్నాలజీల్లో సహకారానికి ఆసక్తిఈ సమావేశంలో భారీ పరిశ్రమలు, ఉక్కు మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. కార్యదర్శి కమ్రాన్ రిజ్వీ, అదనపు కార్యదర్శి హనీఫ్ ఖురేషీ తదితరులు హాజరయ్యారు.ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడం, దేశీయ తయారీ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, పారిశ్రామిక డీకార్బనైజేషన్ దిశగా భారత్ చేపడుతున్న చర్యలను యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందం అభినందించింది.క్లీన్ టెక్నాలజీలు, సుస్థిర రవాణా, అధునాతన ఇంధన పరిష్కారాల్లో భారత్--ఈయూ సహకారాన్ని మరింత విస్తరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు ప్రతినిధులు తెలిపారు.

# మనంసైతం' నుంచి మరో బృహత్తర కార్యక్రమం

**'సపర్య' ప్రాజెక్ట్‌ను ప్రకటించిన కాదంబరి కిరణ్**
**అనాథలు, ఒంటరి వృద్ధులు, పేదలకు అండగా 'వుయ్ కేర్ ఫర్ అన్ కేర్డ్'**
**పేద సినీ కళాకారుల కోసం అనేక సేవ కార్యక్రమాలు**
**సినీ కార్మికుల పిల్లలకు ఉచిత నీట్, ఐఐటీ శిక్షణ**
**'మనంసైతం' సేవలకు 13 వసంతాలు పూర్తి**

హైదరాబాద్, త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 22: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం.. ఆర్థికంగా వెనుకబడిన వారికి భరోసా ఇవ్వడం.. ఒంటరిగా మిగిలిన వృద్ధులకు తోడుగా నిలవడం.. సేవను ఒక కార్యక్రమంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్న 'మనం సైతం' ఫౌండేషన్ మరో బృహత్తర సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సపర్య -- వుయ్ కేర్ ఫర్ అన్ కేర్డ్' పేరుతో నూతన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, నటుడు కాదంబరి కిరణ్ ప్రకటించారు.హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాదంబరి కిరణ్ మాట్లాడుతూ.. గత 13 ఏళ్లుగా 'మనం సైతం' ద్వారా సమాజంలో ఆపదలో ఉన్నవారికి, అవసరార్థులకు వివిధ రూపాల్లో సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో 'సపర్య' ప్రాజెక్టును రూపొందించినట్లు చెప్పారు.



**ఆశ్రమంతో పాటు 'జనతా వైద్యం'**

'సపర్య' ప్రాజెక్టులో భాగంగా అనాథాశ్రమం, వృద్ధాశ్రమం, పేదలకు అందుబాటులో ఉండే 'జనతా వైద్యం' ఆసుపత్రి ఏర్పాటు చేయనున్నట్లు కాదంబరి కిరణ్ తెలిపారు. కేవలం వైద్యం అందించడమే కాకుండా.. రోగులు, వృద్ధులు, అనాథలు మానసిక ప్రశాంతతతో ఉండేలా ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పెద్ద వాటర్ పాండ్, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, పచ్చని చెట్లతో కూడిన వనం, గాజు తలుపులతో కూడిన గదులు వంటి సౌకర్యాలతో ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వైద్యం, వసతి, ఆత్మీయత.. ఈ మూడింటినీ ఒకే చోట అందించాలన్నదే 'సపర్య' లక్ష్యమని పేర్కొన్నారు.

**ఒంటరి వృద్ధులకు 'మనం సైతం' తోడు**

నేటి సమాజంలో పిల్లలు విదేశాల్లోనో, ఇతర నగరాల్లోనో స్థిరపడటంతో చాలామంది వృద్ధులు ఒంటరిగా మిగిలిపోతున్నారని కాదంబరి కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వృద్ధులను ఆదరించి, వారికి అవసరమైన వసతి, వైద్యం, మానవీయమైన తోడ్పాటును అందించడమే 'సపర్య'లోని ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపారు. 'ఎవరూ లేని వారికి మేమున్నాం' అనే భరోసాను కల్పించేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు చెప్పారు.

**సినీ కార్మికుల పిల్లలకు విద్యా భరోసా**

సేవా కార్యక్రమాలను కేవలం వైద్యం, వసతికే పరిమితం చేయకుండా విద్యారంగంలోనూ విస్తరించనున్నట్లు కాదంబరి కిరణ్ తెలిపారు. ఈ ఏడాది నుంచి 'క్వాలిటీ థాట్ ఫ్యూచర్ స్కిల్స్ ఫౌండేషన్' భాగస్వామ్యంతో సినీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక విద్యా పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.
ప్రతి సంవత్సరం ఐదుగురు సినీ కార్మికుల పిల్లలకు ఉచిత హాస్టల్ వసతితో పాటు రెండేళ్ల పాటు నీట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థులకు ఉచిత ఐఐటీ కోచింగ్ అందించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.
సినీ పరిశ్రమకు తెర వెనుక సేవలందించే కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమని వివరించారు.

**"పేదవాళ్లే నా కుటుంబం"**

తన 40 ఏళ్ల సినీ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని కాదంబరి కిరణ్ గుర్తుచేసుకున్నారు. కష్టాలు ఎదురైనప్పుడు సమాజంపై ద్వేషం పెంచుకోవడం కంటే.. తనకు సాధ్యమైనంత మేరకు సాటి మనిషికి సాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందనే భావనతో 'మనం సైతం'ను ప్రారంభించానని చెప్పారు. "పేదవాళ్లే నా పేరెంట్స్.. పేదవాళ్లే నా కుటుంబం. భగవంతుడు మనల్ని పైకి తీసుకువచ్చినప్పుడు మన రెండో చెయ్యి చాచి వందలాది మంది పేదలను ఆదుకోవాలి" అని ఆయన అన్నారు.
'సర్వీస్ ఈజ్ గాడ్'.. అందరి సహకారం కావాలి
'సర్వీస్ ఈజ్ గాడ్' అనే నినాదంతో 'మనం సైతం' సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని కాదంబరి కిరణ్ తెలిపారు. 'సపర్య' ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ కార్యక్రమం కాకుండా.. సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన మానవీయ ఉద్యమంగా ఎదగాలని ఆకాంక్షించారు. దాతలు, సినీ ప్రముఖులు, పరిశ్రమ పెద్దలు 'సపర్య' ప్రాజెక్టుకు మనస్ఫూర్తిగా మద్దతు, ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్నవారికి ఆసరా.. ఒంటరిగా ఉన్నవారికి ఆత్మీయత.. పేదలకు వైద్యం.. ప్రతిభ ఉన్న పిల్లలకు విద్య.. ఇలా సేవకు పలు కోణాలను జోడిస్తూ 'మనం సైతం' చేపడుతున్న 'సపర్య' ప్రాజెక్ట్.. సేవా భావానికి మరో విస్తృత రూపంగా నిలవనుంది.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా నిర్మాణాలు

**సమగ్ర ప్రణాళికతో విమానాశ్రయాల పనులు చేపట్టాలి...**
**శాఖల మధ్య సమన్వయంతోనే పనులు వేగవంతం**
**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 22: ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి దేవాలయం శిల్ప, వాస్తు కళను పరిశీలించి, అవి ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు నిర్మించే ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహం మార్పు, రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగు నీటి సరఫరా లైన్ల మార్పు అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆయా అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించాలని, ఆ రహదారులను సమీప జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే, అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. విద్యుత్, ఆర్ అండ్ బీ, తాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై బీఎస్ఎన్ఎల్ అధికారులతో చర్చించి, ఏకకాలంలో పనులు సాగేలా చూడాలని సూచించారు. ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పనులు ముందుకు సాగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, విమానాశ్రయాల ప్రాంగణం



లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి ప్రవాహాలను మళ్లించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండడంతో పాటు సమీపంలోని ముఖ్య రహదారులకు అనుసంధానించేలా నిర్మించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేందుకు పూర్తి
ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. పలు ఆకృతుల్లో మార్పులను సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్, పవర్ గ్రిడ్ ఈడీ డొమన్ యాదవ్, టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎయిర్ కమోడొర్ రాహుల్ శుక్లా, ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, స్థపతి ఈమని శివనాగిరెడ్డి

# 9వ ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ 2026ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి

**జల భద్రత, వాతావరణ ప్రతిఘటన సామర్థ్యమున్న భారత్ కోసం సమిష్టి చర్యలు, ఆవిష్కరణలు అవసరం: సి.పి. రాధాకృష్ణన్**
**నీటి భద్రతకు సహకారం, ప్రజా భాగస్వామ్యం కీలకం: కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్**




న్యూఢిల్లీ, త్రినేత్ న్యూస్, సెప్టెంబరు 22: భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మంగళవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 9వ ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ (××ఔఔ) 2026ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, జలశక్తి శాఖ సహాయ మంత్రులు వి. సోమన్న, రాజ్ భూషణ్ చౌధరి పాల్గొన్నారు. తాగునీరు, పారిశుధ్య శాఖ కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ కార్యదర్శి అర్చనా వర్మ, కేంద్ర జల సంఘం చైర్మన్ అనుపమ్ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.భారత్‌తో పాటు విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు, రాయబారులు, అంతర్జాతీయ జల రంగ నిపుణులు, సీనియర్ అధికారులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు, ఆవిష్కర్తలు, ఇతర భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'క్లైమేట్ రెసిలియంట్ వాటర్ మేనేజ్‌మెంట్' ప్రధాన ఇతివృత్తంకేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ ఏడాది కార్యక్రమాన్ని "క్లైమేట్ రెసిలియంట్ వాటర్ మేనేజ్‌మెంట్" అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు.వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే విధంగా నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించడం, నీటి భద్రతను పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్థిరమైన జల వనరులను అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు.'ఇండియా వాటర్ వీక్' నుంచి 'ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్'గా విస్తరణగతంలో 'ఇండియా వాటర్ వీక్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఇప్పుడు లి'ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్'లిగా రూపాంతరం చెందడం తొమ్మిదో ఎడిషన్ ప్రత్యేకతగా నిలిచింది.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భాగస్వామ్యం, నీటి సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ సహకారం ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ మార్పు చోటుచేసుకుంది.జల వనరుల పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావానికి తట్టుకునే నీటి నిర్వహణ వ్యవస్థల నిర్మాణం, అంతర్జాతీయ స్థాయిలో జ్ఞానం, సాంకేతికత, అనుభవాల పరస్పర మార్పిడికి ఈ కార్యక్రమం కీలక వేదికగా నిలవనుంది.
జల భద్రతతో కూడిన, వాతావరణ మార్పులను సమర్థంగా ఎదుర్కోగల భారత్ నిర్మాణానికి ప్రభుత్వాలు, సంస్థలు, నిపుణులు, ప్రజలు సమిష్టిగా పనిచేయాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. నీటి భద్రత సాధనలో సహకారం, జన్ భాగీదారి (ప్రజా భాగస్వామ్యం) అత్యంత కీలకమని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ పేర్కొన్నారు.

# నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ డా. నోరి లక్ష్మీ భాస్కర్ ఇంట్లోఏసీబీ సోదాలు



హైదరాబాద్, త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 22: హైదరాబాద్‌లోని నివాసంతో పాటు సంబంధిత ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఆస్తులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలపై అధికారులకు ఆరా
ఆరా తీస్తున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.
నిమ్స్ ఆసుపత్రిలో గత ఐదేళ్లుగా డిప్యూటీ/అడిషనల్ సూపరింటెండెంట్‌గా కొనసాగుతున్న డాక్టర్ లక్ష్మీ భాస్కర్ పాత వివాదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఆయన గత 20 ఏళ్లుగా నిమ్స్ సంస్థలోనే వివిధ హోదాల్లో సేవలు అందిస్తున్నారు. అయితే, గతంలో (2025లో) రాజమండ్రికి చెందిన ఒక వైద్యుడితో జరిగిన దాదాపు రూ. 2 కోట్ల భూ వివాదం కేసు ఆయనను చుట్టుముట్టింది.
ఈ వ్యవహారంలో చీటింగ్ మరియు బెదిరింపులకు పాల్పడినట్లు డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో అప్పట్లో కేసు కూడా నమోదైంది. సుదీర్ఘ కాలంగా ప్రతిష్టాత్మక వైద్య సంస్థలో కీలక బాధ్యతల్లో ఉన్న అధికారిపై ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు రావడం అప్పట్లో సంచలనం సృష్టించింది. రూ. 2.7 కోట్ల భూ వివాదం (2025): బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఒక ప్లాట్
తక్కువ ధరకే ఇప్పిస్తామని రాజమండ్రికి చెందిన డాక్టర్ వి. శ్రీరాములును నమ్మించి రూ. 2.7 కోట్లు వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ రద్దు కావడంతో డబ్బులు తిరిగి అడిగిన బాధితుడిని బెదిరించినందుకు కోర్టు ఆదేశాల ప్రకారం బంజారాహిల్స్ పోలీసులు
చీటింగ్, క్రిమినల్ కాన్స్పిరసీ కేసులు నమోదు చేశారు.
కోవిడ్ బెడ్ల అక్రమాలు (2021): కరోనా సెకండ్ వేవ్ సమయంలో నిమ్స్‌లో ఒక రోగికి బెడ్ ఇప్పించేందుకు 'ప్రశాంత్' అనే దళారీ ద్వారా రూ. 1 లక్ష వసూలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. అంతర్గత విచారణలో లక్ష్మీ భాస్కర్ సిఫార్సు తోనే ఆ అడ్మిషన్ జరిగినట్లు తేలింది.
నాంపల్లి కోర్టు పాత కేసులు (2018--2019): కొన్ని ప్రైవేట్ ఆర్థిక లావాదేవీల వివాదాల్లో ఈయనపై నాంపల్లి కోర్టులో సెక్షన్ 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం) కింద కేసులు నమోదయ్యాయి. వీటిపై ఆయన హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు.

తెలంగాణ
# త్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం



బుధవారం సెప్టెంబర్ 23,2026
www.trinetnews.com

## జాతీయ రహదారి, సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సరళీకరణకు ఎన్‌హెచ్‌ఏఐ--ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ ఒప్పందం

గుజరాత్‌లో రహదారులు, కాలువలు, పైప్‌లైన్ క్రాసింగ్‌లకు వేగవంతమైన అనుమతులు

శాఖల మధ్య సమన్వయం పెంపు, ప్రాజెక్టుల సకాల అమలే లక్ష్యం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

గుజరాత్‌లో జాతీయ రహదారులు, కాలువలు, పైప్‌లైన్ క్రాసింగ్‌లకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను సరళీకరించి, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసే విధంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఢనా×), సర్దార్ సరోవర్ నర్మదా నిగమ్ లిమిటెడ్ (ఞలఛీఞ) మధ్య అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది.

వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం. జాతీయ రహదారి, సాగునీటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం, ప్రాజెక్టుల అమలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగేలా చూడడం లక్ష్యంగా ఈ ఒప్పందం రూపొందించారు.

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఎన్‌హెచ్‌ఏఐ ప్రాంతీయ అధికారి, ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ చీఫ్ ఇంజనీర్ (క్యూసీ, టెక్నికల్ అండ్ సీపీసీ) ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఫీజులు, ఛార్జీలకు పరస్పర మినహాయింపు



ఈ ఒప్పందంలోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి జాతీయ రహదారులు, కాలువలు, పైప్‌లైన్ క్రాసింగ్‌లకు సంబంధించి ఎన్‌హెచ్‌ఏఐ, ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ పరస్పరం వివిధ రకాల ఫీజులు, ఛార్జీలు, ఇతర లెవీలను మినహాయించడం.

దీని వల్ల ప్రాజెక్టుల వ్యయం తగ్గడంతో పాటు అనవసరమైన పరిపాలనా, ప్రక్రియాపరమైన అడ్డంకులు తొలగే అవకాశం ఉంది. ప్రజాధనాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగాన్ని పెంచేందుకు ఈ చర్య తోడ్పడనుంది.

ముందస్తు సమాచారంతో మెరుగైన ప్రణాళిక

ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని ప్రారంభ దశలోనే పరస్పరం పంచుకోవడం, ప్రమాణీకరించిన ఇంజినీరింగ్ విధానాలను అనుసరించడం, క్రాసింగ్ నిర్మాణాల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం వంటి అంశాలకు కూడా ఈ ఒప్పందంలో ప్రాధాన్యం ఇచ్చారు.

ఈ చర్యల వల్ల ప్రాజెక్టుల ప్రణాళిక మరింత మెరుగుపడటంతో పాటు నిర్మాణ నాణ్యత, నిర్వహణ సామర్థ్యానికి సంబంధించిన ఉన్నత ప్రమాణాలను పాటించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

సమగ్ర మౌలిక సదుపాయాల ప్రణాళికకు కీలక ముందడుగు

గుజరాత్‌లో సమగ్ర మౌలిక సదుపాయాల ప్రణాళికను ప్రోత్సహించడంలో ఈ అవగాహన ఒప్పందం కీలక మైలురాయిగా నిలవనుంది. ఎన్‌హెచ్‌ఏఐ, ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ మధ్య మరింత సమన్వయం పెరగడంతో జాతీయ రహదారులు, సాగునీటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు వేగవంతమవుతుందని భావిస్తున్నారు.

అదేవిధంగా ప్రాజెక్టుల అమలు సామర్థ్యం పెరగడంతో పాటు పూర్తి చేయాల్సిన కాలపరిమితులు తగ్గడం, ప్రాజెక్టులపై పడే మొత్తం ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.

వేగవంతమైన అనుమతులకు మార్గం సుగమం చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్న ఎన్‌హెచ్‌ఏఐ లక్ష్యానికి ఈ ఒప్పందం మరింత బలం చేకూరుస్తుందని అధికారులు తెలిపారు. ఈ చర్యలు రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆర్థిక వృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.

## నాట్య తపస్వి అవార్డును అందుకున్న రాగ రంజని




రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 22:

శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు రాగ రంజని నాట్య తపస్వి అవార్డును రసమయి అధినేత డా. ఏంకే రాము, అంజు బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో నాట్య తపస్వి అవార్డు 108వ పురస్కారంగా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు . భారతీయ శాస్త్రీయ నృత్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ.. భావితరాలకు అందించడానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయ నృత్య కళా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రోత్సహించిన నిర్వాహకులు శిఖరం థియేటర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లంక లక్ష్మీనారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్--ఈయూ భాగస్వామ్యంతో ఏఐ, క్వాంటమ్, సెమీకండక్టర్ల రంగాల్లో కొత్త అవకాశాలు

**కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందం భేటీ**

**భారత్--ఈయూ ఎఫ్‌టీఏ సమర్థవంతమైన అమలు, సైన్స్--టెక్నాలజీ సహకారంపై విస్తృత చర్చలు**

**వాతావరణ మార్పులు, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీస్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో సహకారం మరింత బలోపేతం చేయాలి: జితేంద్ర సింగ్**

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

భారత్--యూరోపియన్ యూనియన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటమ్ టెక్నాలజీలు, సెమీకండక్టర్లు, అత్యాధునిక పరిశోధన, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీల రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. యూరోపియన్ పార్లమెంట్‌కు చెందిన పరిశ్రమలు, పరిశోధన, ఇంధన వ్యవహారాల కమిటీ (ఓు=జు) ప్రతినిధి బృందం మంగళవారం డాక్టర్ జితేంద్ర సింగ్‌ను కలిసింది. ఏంజెలికా వింజిగ్ నేతృత్వంలోని ఈ బృందం భారత్--ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఖీూ)ను సమర్థవంతంగా అమలు చేయడం, శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిశోధన, కీలకమైన మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల్లో సహకారాన్ని మరింత పెంచడంపై విస్తృతంగా చర్చించింది.

భారత్--ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యంలో శాస్త్రం, పరిశోధన కీలక భాగాలుగా కొనసాగుతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. పరస్పర ప్రాధాన్యత కలిగిన రంగాల్లో రెండు పక్షాల మధ్య మరింత సన్నిహిత సహకారం కోసం విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందంలో ఆస్ట్రియాకు చెందిన ఏంజెలికా వింజిగ్, రాఫెలే స్టాంకనెల్లీ, నెదర్లాండ్స్‌కు చెందిన మహమ్మద్ చాహిమ్, స్పెయిన్‌కు చెందిన రౌల్ డి లా హోజ్ క్వింటానో, నికోలాస్ గోంజాలెజ్ కాసారెస్, డెన్మార్క్‌కు చెందిన మోర్టెన్ లెక్కెగార్డ్, ఎస్టోనియాకు చెందిన జ్యూరి రాటాస్, లిథువేనియాకు చెందిన విర్జినియస్ సింకెవిసియస్ తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రతినిధి బృందానికి డాక్టర్ జితేంద్ర సింగ్ నాయకత్వం వహించగా, అంతరిక్ష విభాగానికి చెందిన డాక్టర్ రాజీవ్ జైస్వాల్, శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన డాక్టర్ నిషా మెందిరట్టా, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సోమసుందరం, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన డాక్టర్ ధనంజయ్ తివారీ, సీఎస్ఐఆర్‌కు చెందిన డాక్టర్ ప్రభాసిస్ బంద్యోపాధ్యాయ్, అణుశక్తి విభాగానికి చెందిన డాక్టర్ అనిల్ చౌహాన్, శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన డాక్టర్ ఏక్తా కపూర్, విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన నిధి చౌధరి పాల్గొన్నారు.

ప్రతినిధి బృందం తరపున ఏంజెలికా వింజిగ్ మాట్లాడుతూ,




యూరోపియన్ యూనియన్‌కు భారత్ కీలక వ్యూహాత్మక భాగస్వామి అని పేర్కొన్నారు. భారత పారిశ్రామిక, సాంకేతిక విధానాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్ సహకార రంగాలను గుర్తించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంచడం, కీలక సరఫరా గొలుసులను సురక్షితంగా, స్థిరంగా తీర్చిదిద్దడం, హరిత మరియు డిజిటల్ మార్పులను వేగవంతం చేయడం రెండు పక్షాల ఉమ్మడి ప్రయోజనాలుగా పేర్కొన్నారు.

ఎఫ్‌టీఏతో వ్యాపారాలకు కొత్త అవకాశాలు

భారత్--ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా, సమర్థవంతంగా అమలు చేయడం రెండు పక్షాల ఉమ్మడి ప్రాధాన్యతగా ఉండాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ఒప్పందంపై త్వరితగతిన సంతకాలు చేసి, ఆమోదించే ప్రక్రియకు యూరోపియన్ పార్లమెంట్ మద్దతు కొనసాగుతుందని భారత్ ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఎఫ్‌టీఏ అమలులోకి వస్తే వ్యాపార సంస్థలు, వినియోగదారులు, నైపుణ్యవంతులైన వృత్తి నిపుణులకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భారత్--ఈయూ బహుముఖ వ్యూహాత్మక సంబంధాలకు ఇది మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.

'వికసిత భారత్--2047'లో పరిశోధనకు కీలక స్థానం

'వికసిత భారత్--2047' లక్ష్య సాధనలో పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. అధిక ప్రభావం కలిగించే పరిశోధన, పరిశోధన ఫలితాలను సాంకేతికతలు, ఉత్పత్తులుగా మార్చడం, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ూచీ=ఖీ)తో పాటు 10 బిలియన్ యూరోల విలువైన రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ (=ణ×) కార్యక్రమాన్ని ఆయన ప్రస్తావించారు. అధిక ప్రమాదం ఉన్నప్పటికీ భారీ ఫలితాలను అందించే పరిశోధనలను ప్రోత్సహించడం, డీప్‌టెక్ స్టార్టప్‌లను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమాల లక్ష్యమని వివరించారు.

ఏఐ నుంచి 6జీ వరకు సహకారానికి అవకాశం

కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీలు, అధునాతన పదార్థాలు, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్లు, హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, 6జీ సహా తదుపరి తరం టెలికమ్యూనికేషన్ రంగాల్లో భారత్--ఈయూ సహకారాన్ని మరింత విస్తరించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ కోరారు.

క్వాంటమ్ టెక్నాలజీలలో పరిశోధన, అనువర్తనాలు, నైపుణ్యాభివృద్ధి, విస్తృత క్వాంటమ్ ఎకోసిస్టమ్ నిర్మాణానికి రెండు పక్షాల మధ్య పెద్దఎత్తున సహకారం సాధ్యమని తెలిపారు.

కృత్రిమ మేధస్సు రంగంలో ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, శాస్త్రీయ పరిశోధన వంటి విభాగాల్లో ఏఐ అనువర్తనాలను అభివృద్ధి చేయడంపై భారత్ ఆసక్తి చూపుతోందని, అదే సమయంలో బాధ్యతాయుతమైన, విశ్వసనీయమైన ఏఐ వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.

సెమీకండక్టర్ల రంగంలో పరస్పర భాగస్వామ్యం

భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్‌తో పాటు, సురక్షితమైన, స్థిరమైన సెమీకండక్టర్ సరఫరా గొలుసులను అభివృద్ధి చేయాలన్న యూరోపియన్ యూనియన్ లక్ష్యాలు రెండు పక్షాలకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

భారత్ చేపడుతున్న సెమీకండక్టర్ కార్యక్రమాలు, ఈయూ చిప్స్ ఫ్రేమ్‌వర్క్ మధ్య పరిశోధన, ఆవిష్కరణ, పెట్టుబడులు, ఎకోసిస్టమ్ అభివృద్ధి రంగాల్లో సమన్వయ అవకాశాలను పరిశీలించవచ్చని తెలిపారు.

క్లీన్, గ్రీన్ టెక్నాలజీలపై మరింత దృష్టి

వాతావరణ మార్పులు, పర్యావరణ సవాళ్ల పరిష్కారంతో పాటు క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీలపై భారత్--ఈయూ పరిశోధన సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు.

భారత్--ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ (ఝజ) పరిధిలో ఇప్పటికే పలు కీలక క్లీన్, గ్రీన్ టెక్నాలజీ కార్యక్రమాల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. వ్యర్థాల నుంచి హైడ్రోజన్ ఉత్పత్తి, సముద్ర కాలుష్య నియంత్రణ, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల రీసైక్లింగ్ వంటి రంగాల్లో సంయుక్త పరిశోధనకు మద్దతుగా నాలుగేళ్లలో 60 మిలియన్ యూరోల సంయుక్త పెట్టుబడి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

శాస్త్రం, సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలు భారత్--ఈయూ మధ్య విస్తరిస్తున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి కీలక స్తంభాలుగా కొనసాగుతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు.

## అక్కినేని 102వ జయంతి సందర్భంగా అలరించిన 'పాడవోయి భారతీయుడా...'

**కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సినీ సంగీత విభావరి**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్, నటసామ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతిని పురస్కరించుకుని కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాడవోయి భారతీయుడా...' అక్కినేని సినీ సంగీత విభావరి మంగళవారం ఘనంగా జరిగింది.

హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అక్కినేని నటించిన చిత్రాల్లోని చిరస్మరణీయ గీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. పాతతరం సినీ సంగీత మాధుర్యాన్ని గుర్తుచేసిన పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది.

కార్యక్రమానికి పూర్వ జిల్లా న్యాయమూర్తి, భారత సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ నేరెళ్ళ మల్లాది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ విజ్ఞాన విశారద శ్రీ యస్.వి. రామారావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని శ్రీ వై.ఎస్. రామకృష్ణ సమర్పించారు.

ఈ సందర్భంగా వక్తలు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ రంగానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. నటనలో సహజత్వం, క్రమశిక్షణ, కళారంగంపై అంకితభావంతో ఆయన తరతరాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అక్కినేని చిత్రాల్లోని సుప్రసిద్ధ గీతాలతో సాగిన సంగీత విభావరి ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది.

## దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:

దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను వారు ఇప్పటికీ మరిచిపోలేదని గుర్తు చేశారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీది అన్నారు.

మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్? నిరోధక చట్టం అమలుపై ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్ లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇందిరమ్మ ఇండ్లల్లో 31 శాతం లబ్ధిదారులు దళితులే అని తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం అని సీఎం వివరించారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు



బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నాం అన్నారు.

రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని చెప్పారు. దళితులు, గిరిజనులు,ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్ తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదు. పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించండి సీఎం సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకోసం పనిచేస్తుందని , రాజకీయలకు అతీతంగా అందరూ అభివృద్ధి చేసుకుందామని సీఎం పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:

ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్‌లోని స్పెషల్ నియోనాటల్ కేర్ యూనిట్(సీఎన్సీయూ)లో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించారు.

అగ్ని ప్రమాదం అనంతరం చేపట్టిన రెస్క్యూ, రిలీఫ్ చర్యలను మంత్రి పరిశీలించారు. ఎస్ఎన్సీయూలో చికిత్స పొందుతున్న శిశువులను సురక్షితంగా ఇతర వార్డులకు తరలించిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న శిశువులు, పిల్లల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136